జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్...
రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 5 సంచిక 238 | హైదరాబాద్, జూన్ 18 శనివారం 2022 | 8 పేజీలు | వెల : 5.00

## సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో...

- అగ్నిపథ్‌ను నిరసిస్తూ ఆందోళన చేపట్టిన యువత
- ముందుగా రైల్‌రోకోతో ప్రారంభమైన నిరసన
- ఈస్ట్‌కోస్టు ఎక్స్‌ప్రెస్‌కి నిప్పు
- ఆందోళనతో పరుగులు తీసిన ప్రయాణికులు
- క్షణాల్లో అదుపు తప్పిన ఆందోళన
- పార్సిల్ కార్యాలయంపై దాడి
- రైల్వేట్రాక్‌పై బైకులు, స్కూటర్లు దగ్ధం
- భారీగా చేరుకున్న పోలీసులు బలగాలు

# రణరంగం



హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి: ఆర్మీలో స్వల్పకాలిక సర్వీసుల పేరుతో వచ్చిన అగ్నిపథ్ పథకాన్ని నిరసిస్తూ గురువారం దేశవ్యాప్తంగా ఆందోళనలు కొనసాగాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం సికింద్రాబాద్ స్టేషన్ దగ్గర ఆందోళన చేపట్టేందుకు ఎన్ఎస్‌యూఐ కార్యకర్తలు చేరుకున్నారు. అగ్నిపథ్‌ను రద్దు చేయాలంటూ స్టేషన్ ఆవరణలో నినాదాలు చేశారు. ఆ తర్వాత ఒకటో నంబరు ప్లాట్‌ఫారమ్‌పైకి చేరుకున్ని బయలుదేరేందుకు సిద్ధంగా ఉన్న రైలు ఇంజను ఎదుట బ్యానర్లు పట్టుకుని నినాదాలు చేశారు. నిరసన కార్యక్రమం అంతా సవ్యంగా సాగిపోతుందనునే దశలో ఒక్కసారిగా అదుపు తప్పింది.

**అదుపు తప్పింది**

అప్పటి వరకు ప్రశాంతంగా ఆందోళన చేస్తున్న యువకుల్లో కొందరు అదుపు తప్పారు. రైల్వే ఆస్తులపై దాడులకు తెగబడ్డారు. దీంతో ఒక్కసారిగా పరిస్థితి మారిపోయింది. ఇదంతు ఉదయం 9 గంటల సమయంలో మొదలైంది. యువకుల ఆందోళను అదుపు చేసేంత రైల్వే బలగాలు అందుబాటులో లేకపోవడంతో ఒక్కసారిగా అదుపు తప్పిన ఆందోళన బీభత్సంగా మారిపోయింది. నిమిషాల వ్యవధిలోనే ఒకటో నంబరు నుంచి మూడో నంబరు ప్లాట్‌ఫారమ్ వరకు రణరంగంగా మారింది.

**అయోమయం**

ఓవైపు ఆవేశంలో ఉన్న యువకులు మరోవైపు వారిని కంట్రోల్ చేసే పరిస్థితి లేకపోవడంతో సికింద్రాబాద్ స్టేషన్ యుద్ధక్షేత్రంగా మారిపోయింది. పార్సిల్ కార్యాలయంలోకి చొరబడిన యువకులు అక్కడ చేతికి అందిన వస్తువునుల బయటకు తీసుకువచ్చారు. రైల్వ పట్టాలపై వేసి తగుల బెట్టారు. ఇందులో ద్విచక్ర వాహనాలతో త్వరగా మండిపోయే స్వభావం ఉన్న వస్తువులు ఉండటంతో క్షణాల్లో స్టేషన్ ఆవరణలో దట్టమైన పొగలు అలుముకున్నాయి. ఎక్కడ ఏం జరుగుతుందో తెలియిన అయోమయం నెలకొంది. దీంతో రైళ్లలో ఉన్న ప్రయాణికులు గందరగోళానికి గురయ్యారు. ప్రయాణం స్టేషన్‌కు వచ్చిన వారు ప్రాణభయంతో పరుగులు తీశారు.

**ఈస్టుకోస్టుకు నిప్పు**

స్టేషన్‌లో దట్టమైన పొగలు అలుముకోవడం, మంటలు వ్యాపించడంతో ఇక ఆందోళనకు అడ్డే లేకుండా పోయింది. అరగంట పాటు స్టేషన్‌లో ఏం జరుగుతుందో తెలియకుండా పోయింది. దీంతో ఆందోళనకారులు మరింతగా రెచ్చిపోయారు. ప్లాట్‌ఫామ్‌పై ఉన్న ఈస్టుకోస్టు ఎక్స్‌ప్రెస్‌కి నిప్పు పెట్టారు. ముఖ్యంగా ఆ రైలులో పార్సిల్ కౌంటర్ తెరిచే ఉంటంతో మంటలు త్వరగా వ్యాపించాయి. క్షణాల్లోనే ఇతర బోగీలకు చేరుకున్నాయి. దీంతో సికింద్రాబాద్ స్టేషన్ అంతా నల్లని దట్టమైన (మిగతా 2లో..)

## వాట్సాప్ గ్రూప్‌తో నిరసనాగ్నికి పక్కా ప్లాన్!

అగ్నిపథ్ నిరసన జ్వాలలతో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ మండిపోతోంది. ఇంకా రైల్వే ట్రాక్ పైనే వేలాదిమంది ఆందోళనకారులు ఉండిపోయారు. ఆందోళన విరమించకపోతే.. మళ్లీ కాల్పులు జరుపుతామని హెచ్చరించారు రైల్వే పోలీసులు. అయితే.. కాల్పులు జరిపినా వెనక్కి తగ్గేది లేదని ఆందోళనకారులు అంటున్నారు. శుక్రవారం ఉదయం హఠాత్తుగా మొదలైన అగ్నిపథ్ నిరసనల కార్యక్రమం హింసాత్మకంగా మారింది. పోలీసులు కాల్పులు జరపడంతో వరంగల్‌కు చెందిన రాకేష్ మృతి చెందాడు. ఖమ్మంకు చెందిన నాగేందర్ బాబు(21), వక్కరి వినయ్(20), కర్నూల్ మంత్రాలయానికి చెందిన రంగస్వామి(20), కరీంనగర్ చింతకుంట గ్రామానికి చెందిన రాకేష్(20), శ్రీకాంత్ (మహబూబ్‌నగర్, పాలకొండ విల్), కుమార్(21) వరంగల్, పరశు రాం(22) నిజాంసాగర్ కామారెడ్డి జిల్లా గాయపడ్డారు. రైల్వే స్టేషన్ బ్లాక్ పేరుతో వాట్సాప్‌లో ప్రత్యేక గ్రూప్ ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. పరీక్షలు రద్దు కావడంతో వాళ్లలో ఆవేశాగ్రహాలు పెల్లుబిక్కాయి. రెండు రోజుల కిందటే.. జిల్లాల నుంచి ఆర్మీ ఉద్యోగాల ఆశావహులు నిరసనలకు పిలుపు ఇచ్చారు. అనంతరం.. గురువారం రాత్రే సుమారు 500 మంది నిరసనకారులు సికింద్రాబాద్ స్టేషన్‌కు చేరుకున్నట్లు తెలుస్తోంది. రైళ్లను ఆపేసి ఆందోళన వ్యక్తం చేయాలనుకున్నారు. అయితే పోలీసులు లాఠీఛార్జ్‌కు దిగడంతో విధ్వంసం చేపట్టారు. సదరు వాట్సాప్ గ్రూప్‌పై ఇప్పుడు రైల్వే పోలీసులు ఆరా తీస్తున్నారు.

## ‘అగ్నిపథ్’ను సమీక్షించండి, స్కీమ్‌పై పలు అనుమానాలున్నయ్: కేటీఆర్



హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి: కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన అగ్నిపథ్ పథకంపై చాలా అనుమానాలున్నాయని, వెంటనే ఈ పథకాన్ని పున సమీక్షించాలని తెలంగాణ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు. జై జవాన్ జై కిసాన్ అని నినదించిన ఈ దేశంలో మెన్నటిదాకా నల్ల రైతుచట్టాలతో రైతులను అరిగోస పెట్టిన కేంద్రం, ఇప్పుడు అగ్నిపథ్ విధానంతో జవాన్లను నిర్వేదంలోకి నెడుతున్నదన్నారు. ఈ మేరకు శుక్రవారం మీడియాకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. వన్ ర్యాంక్ వన్ పెన్షన్ నుంచి ఆర్మీని ప్రస్తుతం నో ర్యాంక్ నో పెన్షన్ స్థాయికి దిగజార్చిందని కేటీఆర్ విమర్శించారు. అగ్నిపథ్‌పై దేశవ్యాప్తంగా పెల్లుబుకుతున్న యువత ఆగ్రహానికి ఆందోళనలకు కేంద్రానిదే పూర్తి బాధ్యత అన్నారు మంత్రి కేటీఆర్. భారతదేశం ప్రజాస్వామ్య దేశం అనే విషయాన్ని మరిచి ఏకపక్షంగా, నియంతృత్వంతో ఇలాంటి చర్చలు లేకుండా కీలక నిర్ణయాలు తీసుకోవడం వల్లనే ప్రజలకు ఇన్ని కష్టాలు వస్తున్నాయని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. రైతులను సంప్రదించకుండా నల్ల చట్టాలు, వ్యాపారులను సంప్రదించకుండా జీఎస్టీ, దేశపౌరుల బాధలను పరిగణలోకి తీసుకోకుండా డిమానిటైజేషన్, కరోనా కాలంలో లాక్ డౌన్, మైనార్టీలతో చర్చించకుండా సిఎఎ వంటి నిర్ణయాలు తీసుకొని దేశాన్ని సంక్షోభంలోకి నెట్టిన కేంద్రంలోని నియంతృత్వ బీజేపీ ప్రభుత్వం, తాజాగా దేశ యువత ఆకాంక్షలకు భిన్నంగా అనాలోచితంగాగా అగ్నిపథ్ విధానాన్ని తీసుకువచ్చిందన్నారు. %పైగా తమ ప్రయోజనాల కోసం ఆందోళన చేస్తున్న యువకులు పైననే నెపాన్ని నెట్టే దుర్మార్గపు ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తుందన్నారు. (మిగతా 2లో..)

## అగ్నిపథ్ పై నేడు భారత్ బంద్

కేంద్రం తాజాగా ప్రకటించిన అగ్నిపథ్ పథకంపై ఆర్మీ ఉద్యోగార్థులు విధ్వంసం సృష్టిస్తున్నారు. ఈ పథకంపై యువత నుంచి తీవ్రస్థాయిలో విమర్శలు వస్తున్నాయి. కేవలం నాలుగేళ్లు సైనిక సర్వీసులో ఉంచి.. ఆ తరువాత ఇంటికి పంపిస్తే తమ భవిష్యత్తు ఏంటి? అని ప్రస్తుతం ఆర్మీ పరీక్షలకు సిద్ధమవుతున్న చాలా మంది అభ్యర్థులు నిరసనలు చేస్తున్నారు. ఈ ఆర్మి పథకాన్ని తక్షణవే ఉపసంహరించుకోవాలని దేశవ్యాప్తంగా ఆర్మీ అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. చాలా రాష్ట్రాల్లో ఈ అగ్నిపథ్ పథకంపై తీవ్రస్థాయిలో నిరసనలు కూడా చేపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే జూన్ 18వ తేదీన భారత్ బంద్ కు పిలుపునిచ్చారు. బీహార్, యూపీ, తెలంగాణ సహా పలు రాష్ట్రాల్లో ఉద్యోగార్థులు ఆందోళనలు చేస్తుండగా.. బీహార్ లోని ఆర్జెడి ఆధ్వర్యంలోని ప్రతిపక్ష పార్టీలు ఈ బంద్ కు మద్దతు ఇచ్చాయి.

## సికింద్రాబాద్ స్టేషన్లో రూ. 7 కోట్లకు పైగా ఆస్తి నష్టం..: డీఆర్ఎం గుప్తా



హైదరాబాద్ : ఆర్మీ ఉద్యోగార్థులు చేపట్టిన ఆందోళనలతో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో రూ. 7 కోట్లకు పైగా ఆస్తి నష్టం జరిగిందని సికింద్రాబాద్ డివిజనల్ రైల్వే మేనేజర్ గుప్తా స్పష్టం చేశారు. ఐదు రైలింజన్లకు నిప్పు పెట్టడంతో పాటు 30 బోగీలను ఆందోళనకారులు ధ్వంసం చేశారని ఆయన పేర్కొన్నారు. స్టేషన్‌లోని పార్సిల్ ఆఫీసును పూర్తిగా ధ్వంసం చేశారని తెలిపారు. ఆందోళనకారుల నిరసనల నేపథ్యంలో 18 ఎక్స్‌ప్రెస్, 9 ప్యాసింజర్ రైళ్లు, 65 ఎంఎంటీఎస్ రైళ్లను రద్దు చేశామన్నారు. ఇవికాక 15 రైళ్లను పాక్షికంగా రద్దు చేయడం జరిగిందని తెలిపారు. 8 రైళ్లను డైవర్ట్ చేశాం. ఒక రైలును రీషెడ్యూల్ చేశామని చెప్పారు. మరికాసేపట్లోనే రైళ్ల సేవలను పునరుద్ధరిస్తామని డీఆర్ఎం గుప్తా స్పష్టం చేశారు. రైళ్ల పునరుద్ధరణకు చర్యలు చేపట్టామన్నారు.

**ప్లాట్ ఫాం నంబర్ 2 నుంచి 7 వరకు ధ్వంసం**

రైలు కోచ్‌లకు అధికంగా డ్యామేజ్ జరిగిందని, ఆ తర్వాత ప్లాట్‌ఫాంలపై ఉండే స్టాల్స్, వాటర్ కూలర్స్ వంటి వస్తువులను చాలా వరకు ధ్వంసం చేశారని గుప్తా పేర్కొన్నారు. ముఖ్యంగా ప్లాట్ ఫాం నెంబర్ 2 నుంచి 7 వరకు (మిగతా 2లో..)





# వానకాలం సాగుకు...

- నకిలీ విత్తనాలు, కల్తీ ఎరువుల సరఫరాపై నిరంతరం నిఘా
- వెదజల్లే పద్ధతిలో వరి సాగు పై రైతులకు అవగాహన
- వరికి ప్రత్యామ్నాయంగా పత్తి సాగుపై దృష్టి
- వానాకాలం సాగుకు అందుబాటులో ఎరువులు, విత్తనాలు సిద్ధం
- జిల్లా వ్యవసాయశాఖ అధికారి కల్పన

# ప్రణాళిక సిద్ధం..

**వానాకాలం సాగుకు జిల్లా వ్యవసాయశాఖ సమాయత్తం అయ్యింది.రైతులకు కావలసిన ఎరువులు, విత్తనాలను అంచనా వేసి తదను గుణంగా ప్రణాళికను సిద్ధం చేశారు. వరికి ప్రత్యామ్నాయ పంటల ను ప్రోత్సాహిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు. పత్తి పంట సాగుపై అవగాహన కల్పిస్తున్నారు. అదేవిధంగా నకిలీ విత్తనాలు, కల్తీ ఎరువుల సరఫరాపై పోలీసు, రెవెన్యూ శాఖ లతో సమన్వయం చేసుకుంటూ వ్యవసాయ శాఖ అధికారులు నిరంతరంగా నిరంతరం నిఘా పెట్టారు.**

మంచిర్యాల బ్యూరో, జూన్ 17, ప్రజా పాలన :వానాకాలం పంటలపైనే జిల్లా రైతాంగం అధికంగా ఆధారపడుతుందని , అందంకు అనుగుణంగా సాగు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కల్పన పేర్కొన్నారు. శుక్రవారం ప్రజాపాలన తో ఆమె మాట్లాడుతూ వానాకాలం సాగు ప్రణాళికకు సంబంధించిన వివరాలు తెలియజేశారు. వానాకాలం సాగుకు సంబంధించిన మరిన్ని వివరాలు. ఆమె మాటల్లోనే....

**జిల్లాలో వర్షాధార సాగుచేసే భూములే ఎక్కువ**

సాధారణంగా వర్షాకాలంలో సగటున 1126.7 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదవుతుంది. వర్షాల పై ఆధార పడే జిల్లా రైతులు విత్తనాలు విత్తుతారు. 52 శాతం భూముల్లో వర్షంపై ఆధారపడి పంటలు సాగవుతుండగా 48 శాతం మేర ప్రాజెక్టులు, చెరువులు, బావుల నీటిపై ఆధారపడి రైతులు సాగు చేస్తున్నారు. వర్షాలను బట్టి సాధారణంగా జిల్లాలో ప్రతి సంవత్సరం జూన్ మూడో వారం నుంచి రైతులు విత్తనాలు వేస్తారు. జిల్లాలో వానాకాలంలో ప్రధానంగా పత్తి, వరి, కందులు, మినుములు, పెసర, యాసంగిలో వరి, మొక్కజొన్న తోపాటు నూనె సంబంధిత పంటలు సాగవుతాయి. వీటితోపాటు శనిగలు, జొన్నలు, కూరగాయల పంటల ను కూడా రైతులు సాగు చేస్తారు. భౌగోళికంగా జిల్లాలో దాదాపు 10 లక్షల ఎకరాల భూములు ఉండగా, వాటిలో 4.10 లక్షల ఎకరాలు సాగుభూములు ఉన్నాయి. వీటిలో సాగు భూములు 3.8 లక్షల ఎకరాలు ఉండగా, అందులో 20,749 ఎకరాల్లో పండ్ల తోటలు ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా 384 గ్రామాల్లో మొత్తం 1,37,398 మంది రైతులు వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు.

**జిల్లా లో పెరిగిన పత్తి పంట సాగు....**

జిల్లాలోని వివిధ ప్రాజెక్టులు, లిఫ్ట్ ఇరిగేషన్‌ల ద్వారా 48 శాతం భూములు సాగవుతుండగా 34,479 ఎకరాల ఆయకట్టు ఉంది. వీటిలో ప్రధానంగా కడెం ప్రాజెక్ట నీటి ద్వారా 10వేల పైచిలుకు ఎకరాల ఆయకట్టు సాగవుతోంది. మధ్యతరహా ప్రాజెక్టులైన హాజీపూర్ మండలం ముల్కల్లలోని ర్యాలీవాగు, భీమారం మండలంలోని గొల్లవాగు, వేమనపల్లి మండలం నీల్వాయి ప్రాజెక్టుల కింద 1133 ఎకరాల ఆయకట్టు ఉంది. అలాగే చిన్ననీటి తరహా ప్రాజెక్టులు జిల్లాలో 897 ఉండగా వాటికింద 13, 280 ఎకరాలు, దండేపల్లి మండలం గూడెం లిఫ్ట్ ఇరిగే షన్ పథకం ద్వారా 10,032 ఎకరాలకు(యాసంగి సీజన్‌లో మాత్రమే) సాగునీరు అందుతోంది. అదే విధం గా జిల్లాలో అన్ని రకాల పంటలు 3లక్షల 62వేల 818 ఎకరాల్లో ఉత్పత్తి అవుతున్నాయి. ఆహార ఉత్ప త్తులైన వరి లక్షా 60వేల ఎకరాల్లో సాగవుతుండగా, జొన్న 150 ఎకరాలు, మొక్కజొన్న 278 ఎకరాల్లో సాగవు తోంది. వ్యాపార ఉత్పత్తి అయిన పత్తి లక్షా 90వేల ఎక రాలు, నూనె ఉత్పత్తులు క్యాస్టర్ (గానుగ) 30ఎకరాలు, పల్లి 100ఎకరాలు, పప్పు దినుసులైన మినుములు 60 ఎకరాలు, పెసర 900ఎకరాలు, కందులు 11వేల ఎక రాలు, ఇతర పంటలు 300 ఎకరాల్లో సాగవుతున్నాయి.



**లాభ సాటి వ్యవసాయం పై రైతుల కు అవగాహన.**

రైతులను అదునాతన వ్యవసాయ పద్ధతులవైపు ప్రోత్సాహిస్తూ లాభసాటి వ్యవసాయ కోసం కృషి చేయడం జరుగుతుంది. ఇందుకోసం వరి రైతును వెదజల్లే పద్ధతిని ప్రోత్సహించడం జరుగుతుంది.నూతన పద్ధతిలో పత్తి పంట సాగు పై అవగాహన కల్పిస్తున్నాం. నకిలీ ఎరువులు, విత్తనాలు విక్రయాలు పై నిరంతరం నిఘా ఉంచడమే కాకుండా రైతులను అప్రమత్తం చేస్తున్నాం. వానాకాలం పంటలకు సంబంధించిన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయి. వ్యవసాయ సహాకార సంఘం ద్వారా సబ్సిడీ పై అందించడం జరుగుతుంది. అదేవిధంగా సేంద్రియ ఎరువుల వాడకం రైతులకు శ్రేయస్కరం. వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు సూచనలు పాటించి రైతులు పంటలు సాగుచేసుకోవాలని తెలిపారు.

# రణరంగం

(మొదటి పేజీ తరువాయి)

పొగలు అలుముకున్నాయి. ఈ ఘటనలో ఈస్ట్‌కోస్టుతో పాటు అజంతా, ఒక ఎంఎంటీఎస్ రైలు బోగీలు మంటల్లో కాలిపోయాయి.

**అప్రమత్తం**

ఒక్కసారిగా చెలరేగిన ఆందోళనతో ఇటు రైల్వే అధికారులు, అటు రైల్వే పోలీసులు అప్రమత్తమయ్యారు. సికింద్రాబాద్ స్టేషన్‌కు వచ్చే రైళ్లను ఎక్కడిక్కడే నిలిపేశారు. స్టేషన్‌లో ఉన్న ప్రయాణికులు ఇతరులను బయటకు పంపించారు. రాష్ట్ర పోలీసులు బలగాలను అక్కడికి రప్పించారు. అయితే అప్పటికే స్టేషన్‌లో భీతావహ వాతావరణ పరిస్థితి నెలకొంది. లాఠీఛార్జ్ చేసి పరిస్థితిని అదుపులోకి తెచ్చే పరిస్థితులు కూడా కనిపించకపోవడంతో ఆందోళన కారులకు పోలీసులు ?నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. అయితే అప్పటికే భారీ ఎత్తున నష్టం వాటిల్లింది.

**ఫర్నీచర్ ధ్వంసం**

ఒకటి నుంచి మూడో నంబరు వరకు ఫ్లాట్‌ఫారమ్స్‌పై భారీగా ఆస్తి నష్టం జరిగింది. స్టేషన్‌పై ఉన్న కేఫ్‌టేరియాలో కూడా ధ్వంసం అయ్యాయి. లైట్లు, సీసీ కెమెరాలు, చెత్త కుండీలు ఇలా ప్లాట్‌ఫారమ్‌పై కనిపించిన వస్తువులు ధ్వంసం అయ్యాయి. మరోవైపు స్టేషన్ బయట కూడా గందరగోళ పరిస్థితి నెలకొంది. ఆందోళనలకు బయపడిన ప్రయాణికులు కొందరు తమ వస్తువులను స్టేషన్ ఆవరణలోనే వదిలేసి బయటకు పరుగులు తీశారు. మరికొందరు తమ వాళ్లు తప్పిపోయారంటూ ఆందోళన చెందారు. చివరకు ఉదయం 10:30 గంటల సమయంలో పరిస్థితి అదుపులోకి వస్తోంది. అయితే ఈ ఘటనతో తమకు సంబంధం లేదని ఎన్ఎస్‌యూఐ ప్రటకించింది.

**టియర్‌గ్యాస్**

పదిన్నర తర్వాత పోలీసుల బలగాలు భారీగా చేరుకున్నాయి. దీంతో పరిస్థితి అదుపులోకి తెచ్చేందుకు టియర్ గ్యాస్‌ను ప్రయోగించారు. మరోవైపు స్టేషన్‌కు చేరుకున్న ఫైర్ ఫైటర్లు మంటలను అదుపు చేసే పనిలో ఉన్నారు. ఈ ఘటనలో గాయపడిన వారిని హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. ఈ ఆందోళనలో ఇద్దరు మరణించినట్టు వార్తలు వస్తున్నాయ్.

# 'అగ్నిపథ్'ను సమీక్షించండి, స్కీమ్‌పై పలు అనుమానాలున్నయ్: కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

ఈరోజు ఈ వివాదాస్పద విధానానికి వ్యతిరేకంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో జరిగిన నిరసన కార్యక్రమాల్లో యువకుడి మృతికి కేంద్ర ప్రభుత్వవే బాధ్యత వహించాలన్నారు. కేవలం తమ అనాలోచిత నిర్ణయాలతో యువకుల ప్రాణాలను బలిగొంటున్నది కేంద్రమేనని కేటీఆర్ మండిపడ్డారు. కాల్పుల్లో మృతి చెందిన యువకుడి కుటుంబానికి మంత్రి కేటీఆర్ తన సానుభూతిని ప్రకటించారు.

**అగ్నివథ్‌పై అనేక అనుమానాలు..**

కేంద్రప్రభుత్వం ప్రతిపాదించిన అగ్నివథ్ వథకంపై అనేక అనుమానాలు ఉన్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. కేంద్రప్రభుత్వ అనమర్థ ఆర్థిక విధానాలు, పరిపాలనా నిర్ణయాలవల్ల దేశంలో నిరుద్యోగం తీవ్ర స్థాయిలో నెలకొని ఉన్న నేపథ్యంలో ఆర్మీ ఉద్యోగంకోసం ఎదురుచూస్తున్న కోట్లాదిమంది యువత ఆశలను వమ్ము చేసే నిర్ణయాన్ని కేంద్రం తీసుకుందని విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశభద్రతను సైతం కాంట్రాక్ట్ విధానానికి అప్పజెప్పడం దేశభద్రతపై వారి డొల్లవిధానాలకు నిదర్శనమన్నారు.అగ్నిపథ్ పథకం ద్వారా దేశభద్రతతో పాటు దేశయువత భవిష్యత్తు ప్రశ్నార్థకం అవుతుందన్నారు. ఈ విధానం ద్వారా కేవలం నాలుగు సంవత్సరాల పాటు ఆర్మీలో విధులు నిర్వహించిన యువతలో 75శాతం తిరిగి నిరుద్యోగులుగా మారతారన్నారు. సైనికదళంలో చేరి దేశానికి సేవచేయాలని కలలు కంటూ, సంవత్సరాలపాటు ఉద్యోగానికి సన్నద్ధమయ్యే యువత, కనీసం అన్ని సంవత్సరాలు సైతం ఉద్యోగంలో ఉండేందుకు అవకాశం ఉండదన్నారు. అత్యంత కీలకమైన యుక్తవయసులో ఆర్మీలో చేరి నాలుగు సంవత్సరాలకే బయటకు పంపిస్తే, తర్వాత వారికి ఉపాధి అవకాశాలు దక్కే ఛాన్సే లేదన్నారు. ఇప్పటికే సంవత్సరాలపాటు అర్మీలో పనిచేసి బయటకు వచ్చిన మాజీ సైనికులకు సరైన ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్రం విఫలమైందన్నారు. ఇలాంటి సందర్భంలో సైన్యంలో చేరిన 75 శాతం మంది యువకులను ప్రతియేటా నిరుద్యోగులుగా మార్చే ఈ విధానాన్ని వెంటనే పున:సమీక్షించాలని అన్నారు. నాలుగేళ్ల తర్వాత బయటకు వచ్చిన అగ్నీవీరులకు ప్రైవేటు రంగంలో ఉపాధిఅవకాశాలు దొరుకుతాయని కేంద్రం చెబుతున్న మాటలు శుద్ధ అబద్ధమన్నారు. గత ఎనిమిది సంవత్సరాలలో స్వయంగా ప్రధానమంత్రి మోడీ చెప్పిన ప్రైవేటురంగంలో ప్రతియేటా రెండుకోట్ల ఉద్యోగాలు ఎంత నిజమో దేశయువతకి తెలుసని ఎద్దేవాచేశారు. అన్నిటికన్నా ముఖ్యంగా ఉపాధి అవకాశాలు తక్కువగా ఉండే గ్రామీణప్రాంత యువత ఆర్మీఉద్యోగాల కోసం ప్రయత్నిస్తుందని, అలాంటి గ్రామీణయువత నాలుగేళ్ల తర్వాత పోటీ అధికంగా ఉండే ప్రైవేటురంగంలో ఉపాధిపొందే అవకాశాలు తక్కువగా ఉంటాయని కేటీఆర్ అన్నారు. దేశరక్షణకు సంక్షోభ సమయాల్లో కేవలం శిక్షణకలిగిన నూతన సైనికులతో పాటు అనుభవజ్ఞులైన సిబ్బంది ఉండాల్సిన అవసరం చరిత్రలో అనేక సందర్భాల్లో రుజువైందన్నారు. ఈ వివాదస్పద అగ్నిపథ్ విధానంతో దశాబ్దాలుగా అర్మీలో నిర్మాణమైయున్న సంస్థాగత సంస్కృతి, సాంప్రదాయాలు, విలువలకు భంగంకలిగే ప్రమాదం ఉందన్నారు. ప్రస్తుతం భారతదేశానికి పొరుగుదేశాలతో అనేక సవాళ్లు ఎదురవుతున్న నేపథ్యంలో సైన్యం ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే అవకాశం ఉందన్నారు.

**నిరుద్యోగ సమస్య తీవ్రమవడంతోనే హింసాత్మక ఆందోళనలు**

దేశభద్రత కన్నా కేవలం ఆర్థికపరమైన అంశాలకే బీజేపీ ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వడం ఆందోళనకరమన్నారు. పెన్షన్ డబ్బులను ఆదాచేసేందుకు కేంద్రం చేపట్టిన చౌకబారు ఎత్తుగడనే ఈ వివాదస్పద విధానమని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. దేశవ్యాప్తంగా ఇప్పటికే బీజేపీ తీసుకున్న అనేకనిర్ణయాలు దేశప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా ఉన్నాయనే విషయం డిమానిటైజేషన్, నల్లవ్యవసాయ చట్టాలు వంటి వాటి విషయంలో నిరూపితమైందన్నారు. ఇప్పుడు బీజేపీ చేపట్టిన అగ్నివథ్ వథకం నిర్ణయంపై తీవ్రమైన ఆందోళనలు కొనసాగుతున్న తీరు, దేశంలో పేరుకుపోయిన నిరుద్యోగ సమస్య తీవ్రతకు నిదర్శనమన్నారు. నిరుద్యోగ యువతలో కేంద్రప్రభుత్వంపై ఉన్న అగ్రహానికి ఈ అందోళనలు అద్దం పడుతున్నాయన్నారు. ఇప్పటికైనా కేంద్రం కళ్లు తెరిచి దేశ యువకుల ఆవేదనను అర్థం చేసుకొని అగ్నిపథ్ విధానాన్ని వెంటనే సమీక్షించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. దేశంలో ఏ సంక్షోభం వచ్చినా మౌనాన్ని ఆశ్రయించే ప్రధాని నరేంద్రమోడీ, ఈ కీలక విషయంలో ఎప్పటిలాగే దాటవేయకుండా, వెంటనే తన వైఖరిని స్పష్టంచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విధానంపైన అందోళన చేస్తున్న దేశయువత అనుమానాలను, అవేదనను తాము అర్థం చేసుకుంటామని, ఈ విధానంపైన సమీక్షకు వారి పక్షాన కేంద్రంపై ఒత్తిడి తీసుకువస్తామని కేటీఆర్ తెలిపారు.

# సికింద్రాబాద్ స్టేషన్లో రూ. 7 కోట్లకు పైగా ఆస్తి నష్టం..: డీఆర్ఎం గుప్తా

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న వస్తువులను ధ్వంసం చేశారు. దీని వల్ల ఎంత నష్టం జరిగింది అనే అంచనా కూడా దాదాపు పూర్తయింది. ప్రస్తుతానికి సిగ్నలింగ్, ట్రాక్‌లు, ఎలక్ట్రిసిటీ కనెక్షన్లకు ఎలాంటి నష్టం జరగలేదు. రైలు ట్రాక్‌కు ఏమైనా జరిగిందేమో చెక్ చేస్తే రైలు సేవలు ప్రారంభించడానికి వీలవుతుంది. అన్నీ సరిగ్గా ఉంటే ఒక గంటలో రైలు సేవలు ప్రారంభిస్తామని గుప్తా పేర్కొన్నారు.

**ప్రయాణికులు, సిబ్బందికి ఎలాంటి హానీ జరగలేదు..**

కనీసం నాలుగు రైలు బోగీలను తగలబెట్టేశారు. అలాగే 30 పైగా బోగీల అద్దాలు పగలగొట్టేశారు. కొన్ని సీట్లను ధ్వంసం చేశారు. 8 రైలు ఇంజిన్లలో కూడా డ్యామేజ్ జరిగింది. ఎస్కిలేటర్, లైట్లు, ఫ్యాన్లు కూడా చాలా వరకు ధ్వంసం అయ్యాయి. మొత్తం రూ. 6 నుంచి 7 కోట్ల నష్టం జరిగి ఉండొచ్చని అంచనా వేస్తున్నాం. పార్శిల్స్‌లో కూడా రెండింటిని నాశనం చేశారు. వాటిలో ఉన్న వస్తువుల విలువ ఏంటో కచ్చితంగా చెప్పలేం. పార్శిల్స్‌లో ఉన్న చేపలు, గుడ్లు వంటి పదార్థాలు డ్యామేజ్ అయ్యాయి. అయితే ప్రయాణికులు, సిబ్బంది ఎవరికీ ఎలాంటి హానీ జరగలేదు. ఆర్పీఎఫ్, రాష్ట్ర పోలీసులతోపాటు మేమంతా ఇక్కడే ఉండి పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నించాం. ఇప్పటి వరకు ఇంత హింసాత్మక ఘటనలు ఇక్కడ జరగడం చూడలేదు. అందుకే దాదాపు వేల మంది రైల్వే స్టేషన్‌లోకి వచ్చి ఇలా చేయడంతో షాకైపోయామని డీఆర్ఎం గుప్తా పేర్కొన్నారు.

**ఆ పవర్ కారుకు మంటలు అంటుకుని ఉంటే ఘోరం జరిగేది..**

ఆందోళనకారులు ఒక ఇంజిన్‌కు నిప్పు పెట్టినట్లు మేం గమనించాం. దాని పక్కనే ఒక పవర్ కార్ ఉంది. దానిలో 2 వేల లీటర్ల డీజిల్ నింపి ఉంది. దానికి ఆ మంటలు చేరుకుంటే చాలా ఘోరం జరిగి ఉండేది. అప్పుడే పరిస్థితిని కంట్రోల్ చేయక తప్పదని భావించి, అంతా కలిసి కాల్పులపై ఒక నిర్ణయం తీసుకున్నాం. ఈ ఘటన తర్వాత హైదరాబాద్, వరంగల్, కాజీపేట వంటి స్టేషన్లలో భద్రతను మరింత కట్టుదిట్టం చేశామని డీఆర్ఎం గుప్తా స్పష్టం చేశారు.

# కామెడీ చేస్తున్న కేఏ పాల్

హైదరాబాద్, జూన్ 17, :సినిమాలలో ప్రధాన కథ రంజుగా సాగుతుంది. అయితే ఆ కథకు అడ్డు రాకుండా , టెంపో చెడకుండా ఓ కామెడీ ట్రాక్ కూడా కొనసాగుతూ ఉంటుంది. పాత కాలం సినిమాలలో ఇదో హిట్ ఫార్ములా. అలాగే కొన్నేళ్ల కిందటి వరకూ దర్శకుడు పూరీ జగన్నాథ్ కూడా ఈ హాట్ ఫార్ములాను ఫాలో అయ్యేరు. ఇడియట్ సినిమాలో సినిమాకు సంబంధం లేకుండా కమేడియన్ అలీతో అలా నడిపిన ట్రాక్ బాగా పాపులరైంది కూడా. ఈ ఉపోద్ఘాతమంతా ఎందుకంటారా? ఇప్పుడు రాజకీయాలలో కూడా అలాంటి కామెడీ ట్రాక్ నడుస్తోంది. ఈ కామెడీ ట్రాక్ కు కథ, స్క్రీన్ ప్లే, సంగీతం, నటన అన్నీ ఒక్కరే. అంటే కర్తా కర్మా క్రియా కూడా ఒక్కరే. ఆయనే కే.ఏ పాల్. ప్రజా శాంతి వ్యవస్థాపకుడు పాల్. ఉభయ తెలుగు రాష్ట్రాలలోనూ హీటెక్కిన రాజకీయాలలో ఒకింత రిలీఫ్ ఆయన మాటలూ చేతలూ. తాజాగా ఆయన తన హాస్యరసాన్ని మరో ఎత్తుకు తీసుకు వెళ్లారు. ఏకంగా మోడీ షాలకే వార్నింగ్ ఇచ్చేశానని చెప్పుకున్నారు. అన్నీ గుజరాత్ కే అంటే తాను ఒప్పనని మోడీకి ఖరాఖండీగా చెప్పేశానని చెప్పుకున్నారు. ఇంతకీ అసలు మోడీ, అమిత్ షాలతో ఆయన అలా ఎందుకు చెప్పాల్సి వచ్చిందో కూడా సెలవిచ్చేశారు. రాష్ట్రపతి ఎన్నికలలో బీజేపీ అభ్యర్థి విజయానికి సహకరించాల్సిందిగా ప్రధాని నరేంద్రమోడీ, హోంమంత్రి అమిత్ షాలు పాల్ ను వేడుకున్నారట. అందుకు పాల్ గారు అంగీకరించారట. ఈ విషయాన్ని స్వయంగా పాలే మీడియాకు తెలియజేశారు. అక్కడితో ఊరుకోకుండా మోడీ దేశం క్లిష్టపరిస్థితుల్లో ఉందనీ, ఎకనామిక్ సమ్మిట్ ఏర్పాటు చేసి దేశాన్ని గట్టెక్కించాలని తనను కోరినట్లు ఆయన చెప్పారుఅందుకు తాను అంగీకరించాననీ, అయితే మోడీ సదరు సమ్మిట్ గుజరాత్ లో ఏర్పాటు చేయాలంటే తాను కుదరదంటే కుదరదని ఖరాఖండీగా చెప్పేశారట. హైదరాబాద్ లో అయితేనే ఏర్పాటు చేస్తానని కుండ బద్దలు కొట్టేశానని సెలవిచ్చారు. ఈ విషయంలో రాజీ ప్రశక్తే లేదని మోడీకి స్పష్టం చేశానని పాల్ చెప్పారు. మళ్లీ రాష్ట్రపతి ఎన్నిక గురించి మోడీ షాలకు అభయమిచ్చినట్లూ చెప్పుకున్నారు. బీజేపీ నిలబెట్టిన అభ్యర్థే గెలుస్తారని తాను వారికి చెప్పానన్నారు. మోడీ షాలతో పాల్ తెలంగాణ సీఎం కేసీఆర్ గురించి కూడా చర్చించారట.వచ్చే ఎన్నికలలో టీఆర్ఎస్ ఒక్క ఎంపీ సీటు కూడా గెలిచే అవకాశం లేదని పాల్ చెప్పారు. కేసీఆర్ ను తెలంగాణ ప్రజలు ఇప్పటికే తిరస్కరించారని, మరో సారి అధికారంలోకి వచ్చే అవకాశమే లేదనీ తాను మోడీకి వవరించినట్లు కేఏపాల్ మీడియాకు చెప్పారు. ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమంలో తెగ వైరల్ అవుతోంది. హీటెడ్ పొలిటికల్ స్పీచెస్ మధ్యలో నెటిజన్లు పాల్ ప్రసంగాలు వింటూ తెగ రిలాక్స్ అవుతున్నారు.

# అగ్నిపథ్' ను రద్దు చేయాలి :సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం



కరీంనగర్ జూన్ 17 ప్రజాపాలన ప్రతినిధి :కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన 'అగ్నిపథ్' పథకాన్ని సి పి ఐ(ఎం)కరీంనగర్ నగర కమిటీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని పార్టీ నగర కార్యదర్శి గుడికందుల సత్యం ఒక ప్రకటనలో తెలిపారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఘటన పూర్తిగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ వైఫల్యమే నని అన్నారు. నిరుద్యోగుల పై కాల్పులు జరపడం లాఠీ ఛార్జ్ చేయడం హేయమైన చర్య అందుకు బాధ్యులైన వారిని గుర్తించి తగు చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేశారు. అగ్ని పథ్ వల్ల దేశ జాతీయ ప్రయోజనాలు దెబ్బతింటాయని పేర్కొన్నారు. శుక్రవారం నాడిక్కడ ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. నాలుగేళ్ల కాలానికి కాంట్రాక్టు పద్ధతిలో సైనికులను రిక్రూట్ చేయడం వల్ల వృత్తి నైపుణ్యాలతో కూడిన సాయుధ బలగాల సామర్థ్యాన్ని పెంచడం సాధ్యం కాదని పేర్కొంది. పెన్షన్ డబ్బును ఆదా చేసుకోవడం కోసం ఈ పథకం తేవడమంటే మన వృత్తిపరమైన సాయుధ దళాల నైపుణ్యం, సామర్థ్యంపై తీవ్రంగా రాజీపడడమేనని అన్నారు. బిజెపి ప్రభుత్వం యువత జీవితాలతో ఆడుకుంటున్న ని పైగా సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తూ యువతను తప్పుదారి పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో జరిగిన అగ్నిపద్ ను నిరసిస్తూ ఆందోళనలో గాయపడి, మరణించిన వారి కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గత రెండేళ్లుగా భారత సైన్యంలో ఎలాంటి రిక్రూట్‌మెంట్ లేదు. సాయుధ బలగాల్లోకి రెగ్యులర్ సైనికులను రిక్రూట్ చేసుకోవడానికి బదులు ఈ పథకాన్ని తీసుకొచ్చారు. దీనివల్ల కాంట్రాక్టు సైనికులు తమ నాలుగేళ్ల సర్వీస్ తర్వాత ఎలాంటి ఉపాధి అవకాశాలు లేకుండా మిగిలిపోతారు. ఇది చాలా ప్రమాదకరమైన పరిస్థితులకు తావిస్తుందనీ, రద్దు చేయడం అవివేకమని వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అగ్నపద్ పథకం గురించి ప్రభుత్వం ప్రకటించిన మరు క్షణమే దేశంలోని వివిధ ప్రాంతాల్లో అప్పటికప్పుడు పెద్దయెత్తున నిరసనలు, ఆందోళనలు చెలరేగాయంటే ఈ పథకం పట్ల ప్రజలు ఎంత ఆగ్రహంగా ఉన్నారో అర్థమవుతున్నది. ఈ రీత్యా అగ్నిపథ్ పథకాన్ని తక్షణమే రద్దు చేసి, సాయుధ బలగాల్లోకి రెగ్యులర్ రిక్రూట్‌మెంట్ వెంటనే చేపట్టాలని సీపీఎం నగరకార్యదర్శి గుడికందుల సత్యం డిమాండ్ చేశారు డిమాండ్ చేశారు.

## ప్రమాదాలను నియంత్రించేందుకు మూలమలుపు వద్ద బారికేడ్లు ఏర్పాటు: ఎస్సై తేజావత్ కవిత



బోనకల్, జూన్ 17 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని వైరా నుండి జగ్గయ్యపేట , బోనకల్ నుండి ఖమ్మం ప్రధాన రహదారుల మూలమలుపు వద్ద వాహనదారులు అతి వేగంగా వస్తున్నప్పుడు ప్రమాదాలు జరగకుండా నియంత్రించేందుకు నివారణ సూచిక బోర్డులను బోనకల్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సిబ్బంది తో స్పీడ్ బ్రేకర్లు, భారీ కేడ్లను ఏర్పాటు చేయడమైనది. బోనకల్ మండల కేంద్రంలో బోనకల్ నుండి ఖమ్మం వెళ్లే ప్రధాన రహదారి సాయిబాబా టెంపుల్ మూలమలుపు వద్ద , జగ్గయ్యపేట ప్రధాన రహదారిపై కృష్ణ వైన్స్ మూలమలుపు వద్ద బారికేడ్లు ఏర్పాటు చేయడమైనది. అదే విధంగా జానకిపురం గ్రామ మూలమలుపు వద్ద ఇటీవల ప్రమాదాలు జరుగుతున్న తరుణంలో బారికేడ్ ,స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేశారు. ఈ విధంగా ప్రమాదాలు జరగకుండా నియంత్రించేందుకు బారికేడ్లు ఏర్పాటు చేసిన పోలీస్ శాఖ వారికి వాహనదారులు, గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

# బిజెపి దమనకాండను నిరోధించాలి

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి



వికారాబాద్ బ్యూరో జూన్17 ప్రజా పాలన : బిజెపి దమనకాండను నిరోధించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీ,సోనియాగాంధీ లపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేయడం సరైనది కాదని పేర్కొన్నారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీసు కార్యాలయం ముందు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ల పైన ఈడి కేసులు పెట్టడంతో బిజెపి దమన నీతికి వ్యతిరేకంగా నిరసన ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... బిజెపి ప్రభుత్వం దేశంలో నిరంకుశ పాలన సాగిస్తుందని, ప్రతిపక్షాలపై రాజకీయ కక్ష కట్టిందన్నారు. కాంగ్రెస్ హయాంలో ఐ టి, టెలి కమ్యూనికేషన్ తీసుకురావడం జరిగిందని దాంతో ఎంతో మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు వచ్చాయని అన్నారు. గ్రామ పంచాయతీలకు ప్రత్యేకంగా నిధులు కేటాయించేందుకు గ్రామీణ్ రోజ్గార్ యోజన పథకం తీసుకువచ్చి నేరుగా గ్రామపంచాయతీలో అకౌంట్లో డబ్బులు ఇవ్వడం జరిగిందన్నారు. ఇద్దరు దేశ ప్రధానులు దేశం కోసం ప్రాణాలు అర్పించిన సంఘటన ప్రపంచంలో ఎక్కడా లేదన్నారు. కాంగ్రెస్ హయాంలోనే ఐటి కంపెనీలు తీసుకువచ్చి అభివృద్ధి చేశారన్నారు. బిజెపి ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్న వారిని ఇబ్బందులు పెట్టేందుకు అక్రమ కేసులు బాణగించిందని తెలిపారు. అప్పటి ప్రధానమంత్రి అయిన జావాహర్ లాల్ నెహ్రూ కొద్దిమంది మిత్రులతో కలిసి నేషనల్ హెరల్ అనే పత్రిక స్థాపించారని,అది భారత స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించదన్నారు. ఆ పత్రికను రాహుల్ గాంధీ,సోనియా గాంధీ వారి ఆధీనంలోకి తీసుకుంటే బీజేపీ ఆస్తులు తీసుకున్నట్లు భ్రమ పడి వారి పైన ఈ డి కేసులు పెట్టడం సమంజసం కాదన్నారు. అలాగే అగ్ని పతు తీసుకువచ్చి భారత సైనిక వ్యవస్థను తూట్లు పొడిచే విదంగా చేస్తున్నదని విమర్శించారు. సైన్యంలో దేశం పైన ప్రేమతో చేరాలని,కానీ 4 సంవత్సరాల ఒప్పందంతో సైనిక వ్యవస్థలో చేర్చుకోవడం వెంటనే దుయ్యబట్టారు. పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని,దేశంలో కాంగ్రెస్ బలపడి వచ్చే ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధాని అవుతారని తెలిపారు. బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు చట్టాలను వ్యతిరేకించి కాంగ్రెస్ విజయం సాధించిందని గుర్తు చేశారు. ఈడీ అక్రమ కేసులు వెంటనే నిలిపివేయాలని లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ పట్టణ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి,మండల అధ్యక్షులు బిల్లపాటి రాజశేఖర్ రెడ్డి, నాయకులు కిషన్నాయక్, హనుమంతు ముదిరాజ్, కమాల్ రెడ్డి, చాపల శ్రీనివాస్ ముదిరాజ్, కౌన్సిలర్ జైదుపల్లి మురళి, రజినీకాంత్, తదితరులు ఉన్నారు.

# ఫోటో కొట్టు... ప్రైజ్ పట్టు

ముంబై, జూన్ 17, :ఇప్పటి వరకూ రోడ్డు మీద రూల్ పాటించకపోతే ట్రాఫిక్ పోలీస్ ఫోటో కొడతారు. ఆ తర్వాత కాసేపటికే ఆ వెహికల్‌కి చలానా వస్తది. కానీ, ఈ విధానంలో సంచలన మార్పు రానుంది. మున్ముందు కేంద్రం కొత్త చట్టం తీసుకురాబోతోంది. దాని ప్రకారం.. పోలీసులే కాదు.. ఎవరైనా ఫోటో తీసి పంపొచ్చు. పైగా ఆ ఫోటో తీసి పంపిన వాళ్లకు రివార్డ్ కూడా వస్తదట. రోడ్డు యాక్సిడెంట్లతో పాటు ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు.. ప్రభుత్వం ఎన్నో రూల్స్ తీసుకొచ్చింది. రూల్స్ పాటించని వారిపై ట్రాఫిక్ పోలీస్ డిపార్ట్‌మెంట్.. చర్యలు కూడా తీసుకుంటోంది. నేరాన్ని బట్టి ఫైన్లు, కోర్టు శిక్షలు కూడా పడుతున్నాయి. అయినా కొంత మంది వాహనదారుల తీరు మారడం లేదు. వారికి కళ్లెం వేసేందుకు కొత్త చట్టం తీసుకొచ్చే పనిలో ఉంది కేంద్ర ప్రభుత్వం. రోడ్లపై నో పార్కింగ్ ఏరియాలో వెహికల్ పార్క్ చేస్తే చాలు.. ఎవరైనా ఫోటో తీయొచ్చు. దానిని వెంటనే ట్రాఫిక్ డిపార్ట్‌మెంట్‌కి లేదంటే ఫోన్ నంబర్ కు వాట్సప్ పంపిస్తే.. వెహికల్ ఓనర్‌కి ఫైన్ వేయడమే కాకుండా ఆ ఫోటో పంపిన వ్యక్తికి రివార్డ్ ఇచ్చేలా కొత్త విధానాన్ని ప్లాన్ చేస్తోంది సర్కార్. రూల్ పాటించని వాహనానికి 1000 రూపాయల ఫైన్ పడితే.. ఆ ఫోటో పంపిన వ్యక్తికి 500 రూపాయల రివార్డ్ ఇవ్వనుంది. అంటే ఫైన్ అమౌంట్‌లో 50 శాతం ఫోటో తీసిన వ్యక్తికి.. మిగిలిన 50శాతం ప్రభుత్వానికి చెందుతుంది. ఈ కొత్త విధానంతో రూల్స్ బ్రేక్ చేసే వాళ్ల సంఖ్య తగ్గే అవకాశం ఉందని కేంద్ర ప్రభుత్వం అభిప్రాయపడుతోంది. అదే విధంగా ట్రాఫిక్ జామ్ కు ఫుల్ స్టాప్ పెట్టొచ్చన్నారు మంత్రి నితిన్ గడ్కరీ.

# షర్మిల పాదయాత్రకు ప్రజల నుండి అపూర్వ స్పందన



మధిర జూన్ 17 ప్రజా పాలన ప్రతినిధి శుక్రవారం నాడు నియోజక వర్గంముదిగొండ మండలం కట్టకూరు గ్రామంలో మాటముచ్చటమాటముచ్చట ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ. బార్ల తెలంగాణ మంచి నీళ్ళు లేవు కానీ. మద్యం మాత్రం ఏరులై పారుతుందివైఎస్సార్ తెలంగాణ పార్టీ అధికారం లోకి వస్తే బెల్ట్ షాపులు పూర్తిగా రద్దుమహిళలకు తెలంగాణ లో రక్షణ లేదుచిన్న పిల్లల పై ఆగయిత్యాలు జరుగుతున్నాయి టీఆరెఎస్ నేతల పిల్లలే రేపులు చేస్తున్నారుఆడపిల్లల వైపు చూస్తే గుడ్లు పీకుత అన్నారు కేసీఆర్ఇప్పుడు మీ పార్టీ నేతల గుడ్లు ఎందుకు పీకడం లేదుప్రభుత్వ వాహనాల్లో మీ పార్టీ నేతల పిల్లలు అత్యాచారాలు చేస్తే చర్యలు లేవాలిహఉన్నోడికి ఒక న్యాయం... లేనోడికి ఒక న్యాయమా. టీఆరెఎస్ పాలన లో ఆడవారికి ఎక్కడ ఉంది... రక్షణటీఆరెఎస్ నేతలు మొత్తం రౌడీలు గా తయారయ్యారు.. మాఫియా లా మారారుఇసుక దగ్గర నుంచి కాంట్రాక్ట్ ల వరకు అన్ని మాఫియాలేలిబంగారు తెలంగాణ కేసీఆర్ పిల్లలకు అయ్యిందికేసీఆర్ బిడ్డ ఓడిపోతే మళ్ళీ తీసుకు వచ్చి %ఎక్రీ%% చేశారుబోగాలు మీవి త్యాగాలు ప్రజలవాఎన్నికలకు ఇంకా ఏడాది ఉంది .ప్రజలు ఆలోచన చేయాలిమీకోసం పని చేసే వారిని ఎన్నుకోండిలివైఎస్ షర్మిల వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలుతల నరికే టోనికి తల్వార్ ఇస్తే ఏమవుతుందో...కేసీఆర్ కి రెండు సార్లు ముఖ్యమంత్రి అయితే అదే అవుతందిప్రజలకు న్యాయం చేయని సర్కార్ సచ్చినట్లే ప్రజలకు మంచి చేయని ముఖ్యమంత్రి సచ్చినట్లే ప్రజలకు సమస్యలు ఉన్నాయి అని తెలిసి ఎత్తి చూపడానికి పాదయాత్ర చేస్తున్నాంప్రతి చోట ప్రజలు సమస్యలే కదా చెప్పేదితెలంగాణ లో అసలు నాణ్యమైన చదువు ఉందా. వైఎస్సార్ బాసర లో ట్రిబుల్ ఐటీ స్థాపించారు ఇప్పుడు బాసర ట్రిబుల్ ఐటీ నీ బ్రష్టు పటించారుఅక్కడ పిల్లలకు కనీసం బొజనం కూడా పెట్టడం లేదుకౌలు రైతు తెలంగాణ లో రైతే కాదటరైతుకు గౌరవం లేదు..రైతు కూలీలకు గౌరవం లేదుభూమి లేని వాళ్ళు కేసీఆర్ దృష్టిలో మనుషులే కాదుదళిత బందు అని మోసం మూడు ఎకరాల భూమి అని మోసంఇలా చెప్పుకుంటూ పోతే అన్ని మోసాలేఎన్నికలప్పుడు వస్తారు. బిర్యానీ లు పెడతారు . ఆహా ఓహో అనిపిస్తారుతర్వాత మీ మొహం కూడా చూడరుమీ సమస్యల కోసమే నేను పాదయాత్ర చేస్తున్నమీ కోసం పోరాటం చేసే వారిని మరిచి పోతే మన బ్రతుకులు ఎప్పటికీ మారవుఎన్నికల పేరు చెప్పి డబ్బులు ఇస్తే తీసుకోండిపెద్ద పెద్ద ప్రాజెక్ట్ ల పేరు చెప్పి ఎక్కువ కమీషన్లు నొక్కేశారుఅందుకే ఇప్పుడు పెద్ద పెద్ద గడీలు కట్టకున్నారుడబ్బులు తీసుకోండి. గల్లా పట్టుకొని అడగండివైఎస్సార్ మంచి నాయకుడు..అందుకే మహా నాయకుడు అయ్యాఇవ్వాళ్టి ఆయన పథకాలు ప్రజల గుండెల్లో నిలిచి పోయాయి. వైఎస్సార్ ప్రజలకు మంచి చేశాడు కాబట్టే..ఆయన్ను ప్రేమిస్తున్నారు. తెలంగాణ పార్టీ లక్ష్యం ఒకటే. వైఎస్సార్ సంక్షేమ పాలన ను తిరిగి తీసుకు రావడమే కేసీఆర్ మంచంకోళ్లు ఎత్తుకు పోతే రకం 8 ఏళ్లలో 8 వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు ఆమె తెలిపింది

# మున్సిపాలిటీ అభివృద్ధి నిరంతరం కొనసాగుతుంది



మధిర జూన్ 17 ప్రజా పాలన ప్రతినిధి అభివృద్ధినిరంతరం కొనసాగుతుందని, అదేవిధంగా మధిర మున్సిపాలిటీని ఉత్తమ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు పేర్కొన్నారు. శుక్రవారం మధిర మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులోని కొనసాగుతున్న పట్టణ ప్రగతి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పట్టణ ప్రగతి కార్యక్రమం చేపట్టి పట్టణాల్లో ఉన్న సమస్యలను, గుర్తించి,అవి పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. పట్టణ ప్రగతి కార్యక్రమం ద్వారా వచ్చిన నిధులతో మధిర మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఇప్పటికే కోట్లాది రూపాయలతో మధిర మున్సిపాలిటీలో సిమెంట్ రోడ్లు నిర్మించడం జరిగిందన్నారు. అంతేకాకుండా తడి చెత్త, పొడి చెత్త వేరు వేరుగా సేకరించేందుకు నూతనంగా ఆటోలను ఏర్పాటు చేయడం జరిగిందని, దీనిలో భాగంగా ప్రజలకు చెత్త బుట్టలు కూడా పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతుబంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మి, కేసీఆర్ కిట్లు లాంటి అనేక పథకాలు ఇతర రాష్ట్రాల్లో సైతం అమలు చేస్తున్నారంటే అది ముఖ్యమంత్రి కేసీఆర్ గొప్పతనం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. అదేవిధంగా ఉద్యోగుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. మధిర నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేయటమే కేసీఆర్ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి ఫలాలు రాజకీయాలకతీతంగా అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారి నాగేశ్వరావు కమిషనర్ అంబటి రమాదేవి ఆత్మ కమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరావు కౌన్సిలర్లు అరిగే రజిని, గద్దల మాధురి ధీరావత్ మాధవి, వైవి అప్పారావు, పట్టణ కార్యదర్శి అరిగె శ్రీనివాసరావు, ప్యారి పాల్గొన్నారు.


"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు ఫూలే, డాక్టర్ అంబేడ్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేడ్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.

ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

12.పర్లపల్లి చారిటబుల్ ట్రస్ట్ Rs 5000/-

13.ఓగూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్, Rs 5000/-

14.కుసుమ కమల రత్నం మెమోరియల్ ట్రస్ట్ Rs 2000/-

15. రత్నశ్రీ పార్క్స్ ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ Rs 2000/-

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు

మా అకౌంట్ వివరాలు :

Cell No. 9154958315

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

ప్రజాపాలన

సంపాదకీయం

శనివారం 18, జూన్ 2022

## 'కాశీ' నిర్మాణానికై జోలె పట్టిన మాలవీయ

జనవరి 4న వసంత పంచమి రోజున కాశీ హిందూ విశ్వవిద్యాలయానికి వైస్రాయి హార్డింగ్ శంకుస్థాపన చేశారు. విద్యార్థుల మొదటి జట్టు 1918లో పరీక్ష రాసింది. భారతదేశానికి గర్వకారణంగా ప్రపంచ వ్యాప్తంగా ప్రఖ్యాత్యమైన ఈ విశ్వవిద్యాలయం వ్యవస్థాపనలో మదనమోహన్ మాలవీయ (1861–1946) కనపరచిన నిష్ఠ, కార్యదీక్షను అనీబీసెంట్ ఇలా ప్రశంసించారు: 'మాలవీయ మొత్తం తన ప్రాపంచిక జీవితాన్ని, శక్తిని, ప్రబలమైన తన వక్తృత్వ కళను, అంతెందుకు, స్వయంగా తననూ, తన ఆరోగ్యాన్ని ఈ గొప్ప హిందూ విశ్వవిద్యాలయం కోసం అర్పించారు'. భారత జాతీయోద్యమ నిర్మాతలలో సంస్థా నిర్మాణ దక్షులు పలువురు ఉన్నారు. వారిలో అగ్రగణ్యుడు మదనమోహన్ మాలవీయ. ఆయన సంకల్ప బలం అసమానమైనది. అది విద్యారంగంలో కాశీ హిందూ విశ్వవిద్యాలయంగా కార్యరూపం దాల్చింది. విశ్వవిద్యాలయ స్థాపనకు మాలవీయ నిధులు సేకరించిన విధం గురించి ఆయన జీవిత చరిత్రకారుడు సీతారాం చతుర్వేది ఇలా రాశారు: మాలవీయ ఎల్లప్పుడు కాశీ హిందూ విశ్వవిద్యాలయ భవనాల రేఖా చిత్రాలు వెంట తీసుకుని తిరుగుతూ తగిన వ్యక్తులు తటస్థపడినప్పుడు 'భారతదేశ వాసుల నుంచి ఐదు కోట్ల రూపాయల చందా ప్రోగు చేయడం కూడా కష్టమేనా? ఐదేసి లక్షల రూపాయలిచ్చే పదిమంది ధనవంతులు కూడా దొరకరా? ఒక్కో లక్ష ఇచ్చే వందమంది వ్యక్తులు కూడా దొరకరా?' అని ఆయన ప్రశ్నించేవారు. ఈ విధంగా ఆయన ఐదు కోట్ల రూపాయలు సేకరించే ప్రణాళిక తయారు చేసుకున్నారు. డబ్బు వసూలు చేయకుండా ఆయన ఎవరినీ వదలిపెట్టేవారుకాదు. కాశీ హిందూ విశ్వవిద్యాలయం కోసం ఆయన ఎంతో కొంత డబ్బు సేకరించిన మనిషి అప్పట్లో ఎవరూ లేరని కూడా చెప్పవచ్చు. మొత్తం ఈ ప్రణాళికలో మాలవీయ, పండిత్ సుందర్ లాల్ ఒకరికొకరు పూరకంగా ఉండేవారు. విరాళం ఇస్తామని ధనవంతుల నుంచి వాగ్దానం చేయించుకోవడం మాలవీయ వంతైతే ఆ డబ్బు వసూలు చేయడం పండిత్ సుందర్ లాల్ వంతుగా ఉండేది. మొత్తం దేశం ఉదారంగా ఒక కోటి, నలభై మూడు లక్షల రూపాయలు జోలెలో వేసింది'. మాలవీయ విరాళాలు సేకరించిన పద్ధతికి సంబంధించిన కథలు చాలా ఆసక్తికరంగా ఉండేవి. చతుర్వేది మాటల్లో చూద్దాం: 'ప్రతిరోజు మాలవీయ సేకరించదలచిన డబ్బు లక్ష్యాన్ని నిర్ధారించుకొని, అంత డబ్బు లభించేవరకు భోజనం చేయకూడదనే వ్రతం పూని ఇంట్లో నుంచి బయలుదేరేవాడు. ఒక రోజు అమృత్‌సర్‌లోని ఒక ప్రసిద్ధ వ్యాపారి వద్దకు మధ్యాహ్నం తర్వాత ఆయన చేరారు. మాలవీయ వెంట ఉన్న వారంతా ఆకలితో నకనకలాడి పోతున్నారు. ఆ వ్యాపారి వారందరి కోసం దివ్యమైన ఫలహారం ఏర్పాటు చేశాడు. కానీ మాలవీయ ఏమీ ముట్టుకోలేదు. కారణం అడిగినప్పుడు ఆయన ఎంత డబ్బు పొందాలని సంకల్పించుకొని వచ్చారో అంత డబ్బు లభించే వరకు ఏ ఆహారం తీసుకోలేరని చెప్పారు. ఆ వ్యాపారికి ఆ ధనరాశి ఎంతో చెప్పగానే అతడు చెక్ బుక్ తీసి మొత్తం డబ్బు ఇచ్చేశాడు. ఆ వ్యాపారి నుంచి అంత డబ్బు లభిస్తుందని మాలవీయ ఆశించలేదు.'అదే విధంగా మరోసారి ఆయన హిందూ విశ్వవిద్యాలయం కోసం ఒక్క పైసా ఇవ్వడానికి ఇష్టపడని ఒక నవాబు వద్దకు వెళ్ళాడు. మాలవీయ ఎట్టి పరిస్థితులలోనూ వెనక్కు తగ్గేవాడు కాదు కదా! ఆయన వెంటనే తన ఉత్తరీయం చెరగు చాచి పట్టుకుని "ఇందులో మీరు ఏమి వేసినా సరే, అదే తీసుకుని వెళ్లిపోతాను" అని అన్నారు. నవాబుగారికి చాలా కోపం వచ్చి తన బూటు ఒకటి తీసి ఆయన చెరగులో వేశాడు. మాలవీయ పరమ గౌరవభావంతో ఆ దానం స్వీకరించి ఫలానా నవాబుగారు దయతో ఒక బూటు దానంగా ఇచ్చారని, దాన్ని ఫలానా రోజున వేలం వేయడం జరుగుతుందని వార్తా పత్రికల్లో ప్రకటన వేయించారు. ఈ విషయం తెలిసి నవాబుగారు చాలా సిగ్గుపడి తగినంత డబ్బు ఇచ్చి తన బూటు వెనక్కు తెప్పించుకున్నాడు. మరోసారి ఒక కోటీశ్వరునికి వ్యాపారంలో చాలా నష్టం వచ్చింది. ఆ విపత్తులో ఆశీర్వాదం పొందడానికి, సలహా తీసుకోవడానికి ఆయన మాలవీయ వద్దకు వచ్చాడు. మాలవీయ నవ్వుతూ ఆయనతో "మీరు హిందూ విశ్వవిద్యాలయం కోసం ఐదు లక్షలు విరాళంగా ఇచ్చేసేయండి" అని అన్నారు. విని ఆ కోటీశ్వరుడు ఎంతో ఆశ్చర్యంతో మాలవీయ ముఖంలోకి చూస్తూ ఉండిపోయాడు. వ్యాపారం మొత్తం పాడై పోయి దివాలా తీసే పరిస్థితి ఏర్పడి ఉండింది కాబట్టి. కానీ ఆయనకు ధైర్యం చెబుతూ మాలవీయ "మీరు సలహా తీసుకోవడానికి వచ్చి, నా సలహాను అంగీకరించరెందుకు?" అని అన్నారు. అప్పుడు ఆ వ్యక్తి వెంటనే ఐదు లక్షలకు చెక్కు రాసి ఇచ్చేశాడు. మరుసటి రోజు ఆ విషయం వార్తా పత్రికల్లో ప్రచురింపబడగానే ఆయన పరపతి ఎంతగానో పెరిగిపోయి దివాలా తీసే పరిస్థితి తప్పిపోయింది'.

# న్యూస్ ఛానెళ్ళకి 'నూపుర్' పాఠాలు..!




ప్రవక్త మహమ్మద్‌పై నూపుర్ శర్మ వ్యాఖ్యల వివాదం అనంతరం ఇండియన్ టెలివిజన్ న్యూస్ మీడియాను అటు వామపక్షాలు, ఇటు మితవాద పక్షాలు తీవ్రంగా విమర్శిస్తున్నాయి. సమాజంలో విద్వేషాలను రెచ్చగొడుతున్న శక్తులకు న్యూస్ టెలివిజన్ వేదిక అవుతున్నదని వామపక్ష ఉదారవాద శ్రేణులు వాదిస్తున్నాయి. మితవాదులేమో, ముఖ్యంగా హిందూత్వ అనుయాయులు ముస్లిం సంకుచితత్వ వాదులకే న్యూస్ టీవీ ఎక్కడలేని ప్రాధాన్యమిస్తోందని ఆరోపిస్తున్నారు. నిజమేమిటి? తొలుత వామపక్ష ఉదారవాద వాదనలను చూద్దాం. న్యూస్ టీవీ విద్వేషాలను రెచ్చగొడుతుందా? అవును అనేదే ఈ ప్రశ్నకు స్పష్టమైన సమాధానం. మతతత్వ విషం చిమ్మేవారికి ఇంతకు ముందుకంటే ఇప్పుడు మరింత తోడ్పాటు లభిస్తోంది. ప్రభుత్వ నిర్వహణలోని దూరదర్శన్ గుత్తాధిపత్యానికి 1990ల్లో తెరపడింది. కొత్తగా ప్రభవించిన ప్రైవేట్ న్యూస్ టీవీ తన తొలి సంవత్సరాలలో నేడు మనం చూస్తున్న తీవ్ర పోటీలో చిక్కుకోలేదు. హద్దులు లేని ఈ పోటీలో 'బ్రేకింగ్ న్యూస్' భావన ఎలా వికృతమయిపోయిందో మనకు తెలుసు. సాపేక్షంగా నవీన రంగమైన న్యూస్ టీవీలో భాగస్వాములు అయిన న్యూస్ ఎడిటర్లు, విలేఖర్లు మార్కెట్ ఒత్తిళ్లకు లోనుకాకుండా పాత్రికేయ విలువలకు ఎనలేని ప్రాధాన్యమిచ్చేవారు. మరి ఇప్పుడు న్యూస్ ఛానెల్స్ సంఖ్య నాలుగు వందలకు పైగా ఉంది. రేయింబవళ్లు అవి ఎక్కడెక్కడి వార్తలను అందిస్తున్నాయి. రంగంలో ఉండాలంటే ఎప్పటికప్పుడు సరికొత్త వార్తలను అందించి తీరాలి. వీక్షకులను ఆకట్టుకునే ఉన్మాద పోటీలో అగ్రగామిగా ఉండేందుకై అవి సంయమనం లేకుండా సంచలనాన్ని సృష్టించేందుకే ప్రయత్నిస్తున్నాయి.

ఈ పరిణామం వర్తమాన న్యూస్ టీవీ తీరుతెన్నులలో సంపూర్ణంగా ప్రతిబింబిస్తోంది. తీవ్ర వాదోపవాదాలతో ఉత్కంఠభరితంగా జరిగే చర్చే వార్తా నివేదనకు తక్కువ వ్యయంతో అధిక ప్రభావశీల మార్గంగా నేటి న్యూస్ టీవీ పరిగణిస్తోంది. క్షేత్ర స్థాయిలో వార్తా సేకరణ ఒకప్పుడు న్యూస్ టీవీకి ప్రాథమిక వార్తా వనరుగా ఉండేది. అయితే ఇప్పుడు సర్వజ్ఞాన సంపన్నులయిన యాంకర్లతో కూడిన టీవీ స్టూడియో ప్రాబల్యం వహిస్తోంది. అయితే వార్తలకు కాకుండా అనుక్షణం గడబిడ జరిగే ప్రదేశంగా మాత్రమే అది ఉంటోంది. 'చర్చ' స్వభావ స్వరూపాలు కూడా నాటకీయంగా మారిపోయాయి. 1990ల్లో నేను ఒకసారి మేధావి అయిన కాంగ్రెస్ నాయకుడు వివిఎన్ గాడ్గిల్‌ను చర్చకు ఆహ్వానించాను లౌకికవాదంపై ఆయన రాసిన ఒక వ్యాసమే ఆ చర్చకు ప్రాతిపదిక. గాడ్గిల్‌తో వాద ప్రతివాదాలు చేసేందుకు మరో అగ్రశ్రేణి మేధావి అరుణ్ శౌరీని ఆహ్వానించాను. ఈ విషయం తెలిసిన వెంటనే ఆ చర్చలో పాల్గొనేందుకు గాడ్గిల్ మర్యాదపూర్వకంగా తిరస్కరించారు. ఒక అంశంపై సుదీర్ఘ చర్చకు గరిష్ఠంగా ఇద్దరు లేదా ముగ్గురు ప్రముఖులను మాత్రమే ఆహ్వానించడం పరిపాటిగా ఉన్న కాలమది. మరి ఇప్పుడో? ఏ చర్చనైనా తీసుకోండి. టీవీ తెరపై పది తలకాయలు తప్పక కనిపిస్తుంటాయి. వారి వాదోపవాదాలు హుందాగా జరుగుతుంటాయా? లేదు. ఒకరిపై ఒకరు అరుచుకోవడమే ఎక్కువగా కనిపిస్తుంది. ఎవరు ఏమి మాట్లాడుతున్నారో అర్థంకాదు. ఈ తరహా చర్చలనే నేను 'రావణ' స్కూల్ ఆఫ్ టాకింగ్ హెడ్స్ జర్నలిజం అని అన్నాను (వీక్షకులతో నేరుగా మాట్లాడే టీవీ యాంకర్, చర్చలో పాల్గొనే వ్యక్తుల శరీర పై భాగాలు తలలు మాత్రమే కన్పించే దృశ్యాలనే టాకింగ్ హెడ్స్ అని వ్యవహారికంగా అంటారు) మరి మృదుభాషి అయిన గాడ్గిల్ మహాశయుడు నేటి టీవీ చర్చలను చూసి ఏ విధంగా ప్రతిస్పందిస్తారో అని ఆశ్చర్యపడుతుంటాను. టాకింగ్ హెడ్స్ టీవీ కేవలం భారత్‌కు మాత్రమే పరిమితమైన ప్రసార రంగపు దృగ్విషయం కాదు. అది ప్రపంచవ్యాప్త పరిణామం. అన్ని దేశాలలోనూ సంప్రదాయ పద్ధతుల్లో వార్తా సేకరణలో మదుపులు క్రమంగా తగ్గిపోతున్నాయి. దేశ ఆర్థిక వ్యవస్థ స్థితిగతులు వంటి అంశంపై అర్థవంతమైన చర్చల కంటే మత సంబంధిత అస్తిత్వాలపై విభేదాలను ప్రజ్వరిల్లింప చేసే చర్చలే అత్యధిక వీక్షకులను ఆకట్టుకుంటాయని ప్రతి టీవీ ఛానెల్ విశ్వసిస్తున్న రోజులివి. ఒక ఛానెల్ ప్రజాదరణను అంచనా వేసేందుకు లోపభూయిష్ట టెలివిజన్ రేటింగ్ పాయింట్ (టిఆర్‌పి) కేంద్రిత నమూనాను అనుసరించడమే ఈ పరిస్థితికి కారణమని చెప్పక తప్పదు. వినియోగదారు ద్రవ్యోల్బణం గత నెలలో ఎనిమిది సంవత్సరాల గరిష్ఠానికి పెరిగిన రోజున చాలా ఛానెల్స్ తమ ప్రైమ్‌టైమ్ కార్యక్రమాలలో ఈ అత్యంత ముఖ్య సంఘటనను ఉపేక్షించి జ్ఞానవాపి మసీదు వివాదానికి ప్రాధాన్యమిచ్చాయి. నైతిక భ్రష్ట వార్తావరణంలో ప్రాథమ్యాలు ఎంత వక్రంగా ఉంటున్నాయో ఈ విషయం తేటతెల్లం చేయడం లేదా? ఫాక్స్ న్యూస్ ఆన్ స్టెరాయిడ్స్' అనే వార్త నివేదన నమూనా 'విద్వేషం నుంచి లబ్ధి' పొందడంలో పథగామి అయిన ఫాక్స్ టీవీ నెట్‌వర్క్ వార్త సేకరణ, నివేదనకు అనుసరించే పద్ధతులను అలా ప్రస్తావించడం కద్దులో పాత్రికేయ విలువల కంటే వ్యాపార ప్రయోజనాలకే ప్రాధాన్యమిస్తోంది. ఈ శోచనీయ పరిస్థితులకు న్యూస్ రూమ్ ఎడిటర్లనే తప్పుపట్టడమెందుకు? విద్వేష ప్రసంగాలు సాధారణమైపోయిన సంఘర్షణాయుతమైన సమాజం, రాజ్య వ్యవస్థల విషమ వాస్తవాలనే న్యూస్ రూమ్ ప్రతిబింబిస్తోంది. న్యూస్ ఛానెల్స్ 'విద్వేషాన్ని' ఉత్పత్తి చేసి వ్యాపింపచేస్తున్నాయని ఆరోపిస్తున్నవారు, నూపుర్ శర్మ లాంటివారు 'అప్రధాన' వ్యక్తులు కాదనే వాస్తవాన్ని విస్మరిస్తున్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం పేర్కొన్నట్టుగా వారు 'అప్రధాన' శక్తులా? కానేకాదు. భారతదేశ అధికార పార్టీ ప్రధాన రాజకీయ స్రవంతికి నూపుర్ శర్మ లాంటివారు ప్రతినిధులు. అయినా మోదీ సర్కార్ వారిని అలా అభివర్ణించడమంటే చిత్తశుద్ధిరాహిత్యం మినహా మరేమీకాదు. నూపుర్ అనాలోచితంగా చేసిన వ్యాఖ్యలు టీవీ చర్చ వాదోపవాదాల వేడిలో చేసి ఉండవచ్చు. అయితే ఆమె వ్యక్తం చేసిన ముస్లిం వ్యతిరేక భావాలు, అభిప్రాయాలు సంఘ్ పరివార్ ముఖ్య విశ్వాసాలను ప్రతిబింబించడం లేదా? ఇప్పుడు వారందరూ ఆ విశ్వాసాలను దాదాపుగా నూపుర్ వ్యక్తీకరించిన తీరులోనే వ్యక్తీకరించడం లేదా? రాజకీయవేత్తలు, ముఖ్యంగా బీజేపీకి చెందినవారు ఉద్రేక జనిత భాషను ఉపయోగించడం 2014 నుంచి గణనీయంగా పెరిగిపోయిందని విద్వేష ప్రసంగాల ధోరణులను గమనిస్తున్న ఒక పరిశోధకుడు ఈ ఏడాది తొలి నెలలోనే ధ్రువీకరించారు. సరే, ఇప్పుడు మితవాదుల ఫిర్యాదును పరిశీలిద్దాం. న్యూస్ టీవీ తమ దృక్పథానికి సరైన ప్రాధాన్యమివ్వడం లేదనేది వారి ఆక్షేపణ. సరిగ్గా ఇటువంటి వాదనతోనే అమెరికాలో ఒక దశాబ్దం క్రితం ఫాక్స్ న్యూస్ ప్రభవించింది వామపక్షఉదారవాద భావాలు, అభిప్రాయాలకు విరుద్ధమైన వాదాలకు అది ప్రాధాన్యమిచ్చింది. వార్తలను నిష్పాక్షికంగా, యుక్తియుక్తంగా నివేదించడమే తమ ధర్మ సూత్రమని ఫాక్స్ టీవీ ప్రకటించింది. తీరా మితవాద ఎజెండాకు అనుకూలంగా ఉండేవారికి మాత్రమే అది ప్రాధాన్యమిచ్చింది! మన దేశంలో కూడా న్యూస్ మీడియాను నియంత్రిస్తున్న వామపక్షఉదారవాద శ్రేణుల నియంత్రణలో ఉన్న న్యూస్ మీడియా ప్రత్యామ్నాయ భావాలు, అభిప్రాయాలను చులకన చేస్తుందనే ఆరోపణలు గట్టిగా ఉన్నాయి. మితవాద రాజకీయ పక్షాల ఉత్థానంతో మీడియాలో సంప్రదాయ రాజకీయ నవ్యతకు కట్టుబడని వాటి అభిప్రాయాలకు మరింత ప్రాధాన్యం లభిస్తోంది. ఈ వాదన కొంతవరకు మాత్రమే న్యాయమైనది. భారతీయ మీడియా చాలా వరకు హిందూత్వ భావజాలం పట్ల జాగ్రత్త వహిస్తూ వచ్చింది. నిజానికి తోసిపుచ్చింది కూడా. అయితే 1992 అనంతరం భారత రాజకీయాలలో బీజేపీ ప్రధాన శక్తిగా ఆవిర్భవించడంతో మీడియా వైఖరిలో గణనీయమైన మార్పు చోటు చేసుకుంది. గతంలో మీడియా కథనాల రీతి రివాజులను వామపక్ష ఉదారవాదులు నిర్దేశించేవారు. ఇప్పుడు వారి స్థానంలో మితవాద పక్షాల మద్దతుదారులు న్యూస్ రూమ్‌లలో నాయకత్వ స్థానాలలో ఉన్నారు. నూపుర్ శర్మ సంచలనం న్యూస్ టీవీకి ఒక మేలుకొలుపు, సందేహం లేదు. ప్రజాభిప్రాయాన్ని రూపొందించడంలో అంతకంతకూ పెరుగుతోన్న సామాజిక మాధ్యమాల ప్రభావ ప్రాబల్యాలే మీడియా జగత్తు పోకడలను నిర్ణయాత్మకంగా నిర్దేశిస్తున్నాయనడంలో కూడా మరో అభిప్రాయం లేదు. అపర కుబేరుడు ఎలాన్ మస్క్ సామాజిక మాధ్యమ వేదిక ట్విట్టర్ గురించి ఏమిని అభివర్ణించాడు? 'మానవాళి భవిష్యత్తుకు అతి ముఖ్యమైన విషయాలను చర్చించే డిజిటల్ టౌన్ స్క్వేర్' అని కదా. చాలా ఘనమైన మాటలు సుమా! అయితే వాక్ స్వాతంత్ర్యం పేరిట తరచు విద్వేష ప్రసంగాలు అడ్డు అదుపులేకుండా సాగే ఒక భయ విహ్వల ప్రదేశపు వాస్తవ స్థితిని గురించి తప్పుడు భావాన్ని కల్పిస్తున్న వర్ణన అది. నేడు చాలా న్యూస్ ఛానెల్స్ ట్విట్టర్ ట్రెండ్స్‌ను అనుసరిస్తున్నాయి. వాటి ప్రైమ్‌టైమ్ ఎజెండాను డిజిటల్ జగత్తులోని కోలాహలమే నిర్దేశిస్తోంది. విచారకరమైన విషయమేమిటంటే ఈ ప్రజావరణంలో, సువ్యవస్థిత రాజకీయ పోకిరీ సైన్యాలతో సహా ప్రతి ఒక్కరూ ఎంతసేపూ దౌర్జన్యాలకు పాల్పడుతూనే ఉంటారు. మరి అన్నదాత ఆత్మహత్యల కంటే వారణాసి జ్ఞానవాపి మసీదులో కనిపించిందని చెబుతున్నది శివలింగమా లేక నీటిని విరజిమ్మే యంత్రమా అన్న చర్చే ప్రాధాన్యం పొందడంలో ఆశ్చర్యమేముంది?

## సెలక నవ్వింది

నెత్తిన ఆకాశం నిర్మలంగా వుంది
ఎక్కడ వేసిన పనిముట్లు అక్కడే
నిశ్శబ్దంగా తొంగున్నాయి
పైసా సకిలింతలకు
అరువు వెక్కిరింతలకు
జుట్టు లాక్కుంటున్న రైతును చూసి
సెలక పకపకా నవ్వింది
విత్తు మొహం ఎరుగని ముంగారు
ఓ మూలకు ఒరిగిపోయి కూర్చునుంటే
నాగలి ఏకరవు పాట పాడింది
చుట్టని తలపాగాతో తల
బోసిపోయినట్టు కనిపిస్తుంటే
గంప కరువు రాగం ఆలపించింది
కూలికి వెళ్ళే కాళ్ళను మడిచినట్టు
నోటికెళ్ళే ముద్ద గొంతులో ఇరక్కపోతే
కుండ అంగలార్చింది
పై చూపులు తప్ప
నేల చూపు లేని రైతు కళ్ళల్లో
తటాకం తొణికిసలాడుతుంటే
చూరు మీద పెట్ట పెడరెక్కలేసింది
గింజల్తో పురుడోసుకోవాల్సిన నేల
ఒట్టి కడుపుతో మదనపడుతుంటే
పశువు చిత్రంగా ఎక్కిళ్ళు పెట్టి
ఏడ్చింది
వాన కార్తి కాళ్ళకు చక్రాలు
కట్టుకుని
పరుగు పరుగున వస్తుంటే
రైతు గుండె వేగం పుంజుకుంది
గట్టి పడిన దుక్కి దుమ్మును
మీదేసుకుని
రాయి రప్పను కప్పుకుని వుంటే
ఏరువాక ఏకరువు పెట్టుకుంది
సదును చేయని చేను సెలకను
అదును దాటిన విత్తు పూడికను
పీకల దాకా భరిస్తూ
సాయానికై ఏలిక వైపు రైతు
రెండు చేతులు చాస్తూ నిలబడి వుంటే
సెలక పగలబడి నవ్వేసింది.



# కరెంట్ షాక్ తో గేదె మృతి

### పట్టించుకోని విద్యుత్ అధికారులు



ఇబ్రహీంపట్నం జూన్ తేది 16 ప్రజాపాలన ప్రతినిధి: అబ్దుల్లాపూర్ గ్రామంలోని అంతటి అశోక్ రైతు పొలం దగ్గర అతని పశువు, కరెంట్ షాట్ కు (పశువు బర్రె) చనిపోవడం జరిగింది... కరెంటు వాళ్ళ నిర్లక్ష్యంతో గత రెండు మూడు రోజుల నుండి పొలంలో విద్యుత్ వైర్లు తెగిపోయాయి అని చెప్పినా పట్టించుకునే నాధుడే లేడు ఇక్కడ విద్యుత్ సిబ్బంది చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అందువల్ల ఈ రోజు ఒక రైతు యొక్క లక్ష రూపాయల విలువ గల బర్రె చనిపోవడం జరిగింది అదే ప్లేస్ లో మనుషుల కు కూడా ప్రమాదం జరిగితే మరొకలా ఉండేదని ఆయన అన్నారు. అయినా గాని ఎన్నిసార్లు చెప్పిన గాని విద్యుత్ సిబ్బంది మాత్రం పట్టించుకోవడం లేదు రైతు వాపోయారు ప్రభుత్వం విద్యుత్ అధికారుల పై తగు చర్యలు తీసుకోవాలని రైతు కుటుంబానికి ఆర్థిక సహాయం అందే విధంగా చూడాలని రైతు ఆవేదన వ్యక్తం చేశారు విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు.

# వృద్ధులను వేధిస్తే చట్టపరమైన చర్యలు

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



ఆసిఫాబాద్ జిల్లా జూన్ 17 (ప్రజాపాలన, ప్రతినిధి) : వృద్ధులను వేధిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనంలో వృద్ధులు, వికలాంగుల హక్కుల చట్టాలు సంబంధించిన పుస్తకాలను జిల్లా సంక్షేమ అధికారి సావిత్రి, వెల్డర్ లైన్ జిల్లా ఫీల్ రెస్పాన్స్ అధికారి రవికుమార్ లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వృద్ధులు, దివ్యాంగుల, సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. దివ్యాంగుల సహాయార్థం ఏర్పాటుచేసిన టోల్ ఫ్రీ నెంబర్ 18005728980,ను ఉపయోగించుకోవాలని, ఎల్డర్ లైన్( నేషనల్ హెల్ప్లైన్ సీనియర్ సిటిజన్స్) అనే పేరుతో వృద్ధుల కొరకు దివ్యాంగుల వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం హెల్ప్ లైన్ నెంబర్ 14567ద్వారా వయోవృద్ధులకు సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ దేవతల కృపతో ప్రజలు క్షేమంగా ఉండాలి

### వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ బ్యూరో జూన్ 17 ప్రజాపాలన : గ్రామ దేవతల కృపతో ప్రజలు క్షేమంగా ఉండాలని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఆకాంక్షించారు. శుక్రవారం వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ధారూర్ మండలం తన స్వగ్రామమైన కేరెల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ కొత్తపల్లి నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కొత్తపల్లి నర్సింహారెడ్డి మాట్లాడుతూ కేరెల్లి, కొండాపురం , బాచారం గ్రామ ప్రజలు గ్రామ దేవతల అభీష్టం మేరకు ప్రతిస్థాపన కార్యక్రమాలను ఎంతో వైభవంగా జరుపుకొన్నామని పేర్కొన్నారు. అదే విదముగా అత్యంత వైభవంగా గ్రామ దేవతలకు ఇష్టమైన బోనాలను సమర్పించామని స్పష్టం చేశారు. మన గ్రామ దేవతల విగ్రహాలను ప్రతిష్టించిన రోజు (8 మే) నుండి సరిగ్గా 41 వ రోజు అనగా శుక్రవారం 17 జూన్ 2022న అన్ని గుళ్ల వద్ద మహా కుంబాభిషేకం నిర్వహించామని వివరించారు. ఉదయం 8.0 గంటల నుండి ఒకే సమయంలో ప్రతి గ్రామ దేవతల గుళ్ళ వద్ద గణపతి పూజ, హొమం, పూర్ణాహుతి, అభిషేకం మొదలగు కార్యక్రమాలు నిర్వహించామని వెల్లడించారు. అభిషేకానికి ప్రతి ఇంటి నుండి బిందెతో గాని చెంబుతో గాని సీసా తో గాని నీళ్లు తీసుకొని వచ్చి ప్రతి గుడి వద్ద ఉన్న డ్రమ్ములో పోయాలని సూచించారు. ఈ నీటిని అక్కడ ఉన్న భక్తులు గ్రామ దేవతల విగ్రహాల పైన, కలశాల పైన, గోపురాల పైన పోశారని చెప్పారు. తరువాత అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిరంతరంగా కొనసాగిందన్నారు. మహా కుంభాభిషేకం పూర్తి చేయడంతో గ్రామ దేవతల ప్రతిస్థాపన కార్యక్రమాలు సంపూర్ణంగా పూర్తయ్యాయని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాలలో మూడు గ్రామాలలోని ప్రజలందరు క్రమశిక్షణతో భక్తి శ్రద్దలతో పాల్గొని గ్రామ దేవతల కృపకు పాత్రులై మనయొక్క మరియు మన భావితరాల ఆయురారోగ్యాలకు సుఖశాంతులకు పునాది వేశారని హర్షం వ్యక్తం చేశారు. అనంతరం పూజారిని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

## అప్పలరాజు కుటుంబ సభ్యులను కలిసిన పిడమర్తి రవి..



తల్లాడ, జూన్ 17 (ప్రజాపాలన న్యూస్): తల్లాడ పట్టణంలో ప్రముఖ హొటల్ గా పేరుగాంచిన మట్టమ్మ హొటల్ అధినేత సరికొండ అప్పలరాజు కుటుంబ సభ్యులను ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పిడమర్తి రవి జిల్లాకు వచ్చిన సందర్భంగా వారిని కలిసి కుటుంబసభ్యులతో మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా మాజీ ఎంపీపీ సరికొండ లక్ష్మీ పద్మావతి, సరికొండ రమణమ్మ, సరికొండ వీరంరాజు తదితరులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వారి వెంట కుటుంబ సభ్యులు ఉన్నారు.

# మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ విపి గౌతమ్

## ఆర్ ఓ బి బ్రిడ్జి కింద పనులను వేగవంతంగా పూర్తి చేయాలి



బోనకల్, జూన్ 17 ప్రజాపాలన ప్రతినిధి: మండలంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ వి పీ గౌతమ్ పర్యటించారు. ముందుగా ముష్టి కుంట గ్రామంలో పోలంపల్లి మైనర్ కాలువను పరిశీలించారు. కాలువ పైన చెట్లు పెరిగి చెత్తాచెదారం ఉండటాన్ని చూసి నీటిపారుదల శాఖ డి ఈ శ్రీనివాస్ రావు ప్రశ్నించారు. కాలువ పైన చెట్లను ఈజీఎస్ ద్వారా ఎందుకు తొలగించడం లేదని డి ఈ ని అడిగారు. ముళ్లకంచెలు తొలగించాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. కాలు పై ముళ్ళకంప ఉంటే రైతులకు, ప్రజలకు ఇబ్బందికరంగా ఉంటుందని, శుభ్రం చేయటం వలన అందరికీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కలెక్టర్ అన్నారు. అదే సమయంలో కొంత మంది కూలీలు పనులకు వెళ్లి వస్తుండగా కలెక్టర్ వారిని మందలించి, ఉపాధి హామీ పనులకు వెళ్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. రోజు ఎంత కూలి వస్తుంది అని అడగగా100 రూపాయలు వస్తున్నాయని కూలీలు అన్నారు. ఉపాధి హామీ పనులు ఎన్ని గంటల వరకు చేస్తున్నారని కలెక్టర్ వారిని అడగగా7 గంటలకు వెళ్లి 11 గంటలకు తిరిగి వస్తున్నామని వారు అన్నారు. అనంతరం బోనకల్ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటుచేసిన క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించారు. క్రీడా ప్రాంగణాన్నిపరిశీలిస్తూ సర్పంచ్ కు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం మండల కేంద్రంలోని ఆర్ ఓ బి బ్రిడ్జి కింద పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ సర్పంచ్ ను ఆదేశించారు. బోనకల్ మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన గ్రామీణ క్రీడా ప్రాంగణం పట్ల, ప్రభుత్వ కళాశాల ఆవరణలో గల పల్లె ప్రకృతి వనం పట్ల బోనకల్ సర్పంచ్ భూక్యా సైదా నాయక్ ను కలెక్టర్ అభినందించారు. పోలంపల్లి మైనర్ పై మొక్కలు నాటడం పట్ల ఆ గ్రామాల సర్పంచులను కూడ కలెక్టర్ అభినందించారు. పల్లె ప్రగతి పనులలో భాగంగా మండల పరిధిలోని బోనకల్, రావినూతల, ముష్టికుంట్ల గ్రామాలలో పర్యటించి ఆయా గ్రామాలలో నాటిన మొక్కలను పరిశీలించి ఆయా గ్రామాల సర్పంచులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం మండల కేంద్రంలో గల క్రీడా ప్రాంగణంలో క్రీడాకారులు బాల్ బ్యాడ్మింటన్ ఆడుతుండగా వారితో పాటు వెళ్లి బాల్ బ్యాడ్మింటన్, వాలీబాల్ ఆడి తన ఉత్సాహాన్ని కనపరిచారు. అదేవిధంగా బాల్ బ్యాడ్మింటన్ సీనియర క్రీడాకారుడు కోచ్ అమరేసి లింగయ్య చేస్తున్న కృషిని బోనకల్ సర్పంచ్ సైదా నాయక్ ,ఎంపీడీవో గొట్టిపాటి శ్రీదేవి కలెక్టర్ కు వివరించారు. బోనకల్ మండలం నుంచి జాతీయస్థాయిలో బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులు రాణిస్తున్నారని దీనికంతటికీ కారణం కోచ్ లింగయ్య అని, 20 ఏళ్లుగా బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులను తయారు చేస్తున్నారని వివరించారు. దీంతో కలెక్టర్ సంతోషం వ్యక్తం చేస్తూ లింగయ్య ను అభినందించారు. కలెక్టర్ కొద్దిసేపు బాల్ బ్యాడ్మింటన్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. మండల కేంద్రంలోని ఆర్ ఓ బి బ్రిడ్జి కింద బోనకల్ గ్రామపంచాయతీ చేపట్టిన అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలించారు. ఆర్ ఓ బి బ్రిడ్జి కింద గల అన్ని ఖానాలను ఆయన ప్రత్యేకంగా పరిశీలించి గ్రామ పంచాయతీ సర్పంచ్ కి పలు సూచనలు చేశారు. ఒక్కొక్క ఖానాలో ఒకే రకమైనవి ఏర్పాటు చేయకుండా వివిధ రకాలను ఏర్పాటు చేయాలని సర్పంచ్ కు సూచించారు. పనులన్నింటినీ ఎప్పటి కల్ల పూర్తి చేస్తారని సర్పంచ్ ను కలెక్టర్ ప్రశ్నించగా వారం, పది రోజులలో పూర్తి చేస్తానని తెలిపారు. ఆర్ ఓ బి బ్రిడ్జి కింద వాహనాలు వెళ్లే ఖానాలో నారాయణపురం మైనర్ పై ఉన్న కాలవ చాంబరు వాహనాలకు ఇబ్బందికరంగా ఉందని కలెక్టర్ కు సర్పంచ్ వివరించగా వెంటనే స్పందించి ఆర్ అండ్ బి ఈ ఈ శ్యాం ప్రసాద్, నీటి పారుదల శాఖ డి ఈ శ్రీనివాస్ లను పిలిపించి సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఈ ఛాంబర్ రోడ్డు కు సగం స్థలాన్ని ఆక్రమించి ఉందని, దీని వలన వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలిగి ప్రమాదాలు జరుగుతున్నాయని సైదా నాయక్ వివరించారు. దీంతో వెంటనే ఆర్ అండ్ బి ఈ ఈ ని భూమికి సమాంతరంగా తిరిగి పునర్నిర్మాణం చేపట్టాలని దీనికి అవసరమైన ఎస్టిమేట్ ను వెంటనే తయారుచేసి అందజేయాలని ఆదేశించారు. రావినూతల వైపు గల ఆర్ ఓ బి స్థలాన్ని , బస్టాండ్ ను కూడా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ బస్టాండ్ లో కి బస్సులు వెళ్లడం లేదని, బస్సులు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ను కోరారు. కలెక్టర్ స్పందించి బస్సులు వచ్చే విధంగా ఏర్పాటు చేస్తానని అన్నారు. ఆర్ ఓ బి బ్రిడ్జిపై లైట్లు లేవని, ఆర్ ఓ బి బ్రిడ్జి ఎక్కడానికి మెట్లు కూడా లేవని బోనకల్ సర్పంచ్ సైదా నాయక్, రావినూతల మాజీ సర్పంచ్ షేక్ వజీర్, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో కలెక్టర్ వెంటనే స్పందిస్తూ ఇందుకు సంబంధించి కూడా వెంటనే ఎస్టిమేట్ వేయాలని ఆర్ అండ్ బి ఈ ఈ ను ఆదేశించారు. బోనకల్ వైపు ఆర్ ఓ బి బ్రిడ్జి కింద బోనకల్ సర్పంచ్ చేయిస్తున్న విధంగానే రావినూతల వైపు కూడా బ్రిడ్జి కింద వెంటనే పనులు చేపట్టాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. ఈ విషయాన్ని సర్పంచ్ కి చెప్పి వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టాలని మండల అధికారులను ఆదేశించారు. రావినూతల గ్రామం లోని వైరా-జగ్గయ్యపేట ప్రధాన రహదారిపై హరిత హారంలో వేసిన మొక్కలను ఆయన పరిశీలించారు. చిరునోముల సర్పంచ్ మూలకారపు రవి దళిత కాలనీలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కొంతమంది ఆక్రమించుకుంటున్నారని కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు అదేవిధంగా మాకు నేటి వరకు గ్రామీణ క్రీడా ప్రాంగణానికి స్థలం కేటాయించలేదని కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. దీంతో కలెక్టర్ స్పందిస్తూ సర్పంచులు ఉత్సాహంగా పని చేస్తుంటే మీరెందుకు ఆలస్యం చేస్తున్నారని మండల అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డి పి ఓ జూపల్లి హరిప్రసాద్, డీఎల్పీవో రావూరి పుల్లారావు ,తాసిల్దార్ రావూరి రాధిక, ఎంపీడీవో గొట్టిపాటి శ్రీదేవి, ఎంపీపీ కంకణాల సౌభాగ్యం, ఆర్ అండ్ బి డి ఈ రాజశేఖర్, ఈజీఎస్ ఏ పి ఓ బనవోజు కృష్ణకుమారి, ఈ సి పిల్లుట్ల కిరణ్ కుమార్, పి ఆర్ జె ఈ మొండితోక నవీన్ కుమార్, ఆయా గ్రామాల సర్పంచులు భూక్యా సైదా నాయక్, షేక్ జాన్ బి, కొమ్మినేని ఉపేందర్ ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు దామళ్ళ కిరణ్, నల్లబెల్లి రఘు, జొన్నలగడ్డ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యావ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నా ముఖ్యమంత్రి కేసీఆర్



కరీంనగర్ జూన్ 17 ప్రజాపాలన ప్రతినిధి :తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు విద్యావ్యవస్థపై పూర్తిగా చిత్తశుద్ధి లేదని స్పష్టమయ్యిందని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి జోజిరెడ్డి విమర్శించారు. బాసర రాజీవ్‌గాంధీ సాంకేతిక విశ్వవిద్యాలయం (ఆర్జీయూకేటీ -ట్రిపుల్ ఐటీ) విద్యార్థులు గత నాలుగు రోజులుగా ఆందోళనలు నిర్వహిస్తున్నా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సిగ్గు చేటన్నారు. 8 వేల మంది విద్యార్థులు తమ సమస్యలు పరిష్కరించాలని ఎండనక.. వానను లెక్క చేయకుండా ఆందోళన చేస్తున్నా సీఎం మెట్టు దిగి రావడం లేదన్నారు. బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థులవి సిల్లీ డిమాండ్‌లు అంటూ సబితా ఇంద్రారెడ్డి చేసిన వ్యాఖ్య చూస్తే, రాష్ట్ర ప్రభుత్వానికి విద్యావ్యవస్థ పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని మండిపడ్డారు. రాష్ట్రంలో విద్యావ్యవస్థను సీఎం కేసీఆర్ భ్రష్టుపట్టించారని మండిపడ్డారు. ట్రిపుల్ ఐటీ విద్యార్థుల సమస్యలను సిల్లీ అని తీసేసిన సిల్లి సీఎం ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. సమస్యలు పరిష్కరించాలని ఆందోళన చేస్తున్న విద్యార్థులను పోలీసులతో బెదిరిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఒక్క ట్రిపుల్ ఐటీని మెయింటెన్ చేయని సీఎం మిగతా విద్యాసంస్థలను ఏం మెయింటెన్ చేస్తారని ఆయన నిలదీశారు. కేజీ టు పీజీ అని హామీ ఇచ్చిన కేసీఆర్ దాన్ని మూలన పడేశారని, విద్యాహక్కు చట్టాన్ని కూడా అమలు చేయడం లేదన్నారు. ముఖ్యమంత్రిగా సీఎం కేసీఆర్ అనర్హుడని తెలిపారు. కనీస నైతిక విలువలు, బాధ్యతలను విస్మరిస్తూ సొంత లాభం కోసం చూసే వ్యక్తి అసలు ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఉంటే ఏంటి? లేకుంటే ఏంటి? అని అన్నారు. కష్టపడి మంచి ర్యాంకులు తెచ్చుకున్న తెలంగాణ బిడ్డలను ఉన్నత చదువులు చదువుకోనీయడకుండా, ఉద్యోగాలు రానీయకుండా సీఎం వ్యవహరిస్తున్నారు. రాష్ట్రంలో 4 వేల ప్రభుత్వ పాఠశాలలను ఎత్తివేసి కార్పోరేట్ వ్యవస్థను కాపాడుకుని దోచుకున్నారన్నారు. ఫీజు రీయంబర్స్ మెంట్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారన్నారు. డిగ్రీ , ఇంజనీరింగ్ కళాశాలల్లో ఫీజు రీయంబర్స్ మెంట్ విడుదల చేయకపోవడంతో చదువు పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని వాపోయారు. ఫలితంగా విద్యార్థులు ఉద్యోగాలు చేసుకోవడానికి , పై చదువులు చదువుకోవడానికి దూరమవుతున్నారని వాపోయారు. బాసరలోని ట్రిపుల్ ఐటీ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాల్సిన విద్యాశాఖ మంత్రి ఆ సమస్యలను తక్కువ చేసి మాట్లాడడం సమంజసం కాదన్నారు. వర్సిటీలో రెండేళ్లుగా వీసీ నియామకం లేదని, బోధనకు సరిపడా అధ్యాపకులు లేరన్నారు. న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని ఆందోళన చేపట్టిన విద్యార్థులపై పోలీసులను ప్రయోగించి అణచివేయాలని చూడడం దారుణమన్నారు. ప్రతిపక్షాలు చేపట్టే ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలను పోలీసుల అండదండలతో అణచివేస్తున్న ప్రభుత్వం ట్రిపుట్ విద్యా ర్థులపై అదే రీతిలో వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. నిర్లక్ష్యపూరిత వైఖరి విధా నాలతో బాధ్యతా రాహిత్యంగా వ్యవహరించడం భావ్యం కాదన్నారు. విద్యార్థుల సమస్యలను, డిమాండ్లను పరిష్కరించడంలో విఫలమైన కేసీఆర్ సర్కార్ ఘటనను పక్కదారిపట్టించే రీతిలో చేస్తున్నారన్నారు. న్యాయమైన సమస్యలను పరిష్కరించమని కోరి ఆందోళన చేపట్టిన విద్యార్థులపై పోలీసులను ప్రయోగించి అణచివేయాలని చూస్తున్నారని ఆరోపించారు. క్యాంపస్ చుట్టూ పోలీసులను పెట్టి విద్యాసంస్థను డిటెంషన్ సెంటర్‌గా మార్చి వేశారని మండిపడ్డారు. బాసర ట్రిపుల్ ఐటీ సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని స్పష్టం చేశారు. అహంకారంతో సీఎం కేసీఆర్ విద్యార్థుల శక్తిని తక్కువగా అంచనా వేస్తున్నారన్నారు. విద్యార్థులు 12 రకాల డిమాండ్లలో రెగ్యులర్ వీసీని నియమించాలని, క్యాంపస్‌లోనే ఉండాలని, అధ్యాపకుల సంఖ్యను పెంచాలని, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఆధారిత విద్యను అందించాలని, హాస్టల్ తరగతి గదులకు మరమ్మతులు చేయాలని, ల్యాప్‌టాప్‌లు, యూనిఫామ్‌లు, మంచాలు, బెడ్‌లు అందించాలని, నాణ్యమైన భోజనం అందేలా చూడాలని, పీటీలను నియమించాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారన్నారు. మూడేళ్ల నుంచి నాలుగున్నర వేల మంది విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు, యూనిఫామ్స్, ఇతర వస్తు సామగ్రి అందడం లేదని , నెల రోజుల్లో మరో 1500 మంది విద్యార్థులు కొత్తగా చేరనున్నారని తెలిపారు. ఈ లెక్కన సమస్యలు పరిష్కారం కావాలంటే రూ.20 కోట్ల వ్యయం అవుతుందని యూనివర్సిటీ అధికారులు పేర్కొంటుండగా అది ప్రభుత్వానికి సమస్య అవుతుందా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కొడుకు కేటీఆర్ విదేశాల ఖర్చే 11 కోట్లు పెట్టుకుంటే విద్యార్థుల న్యాయమైన సమస్య ఒక లెక్కా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా విద్యార్థులను శాంతింపజేసి సమస్యలను పరిష్కరించాలని, విద్యాసంస్థల చుట్టూ మోహరించిన పోలీసు క్యాంపు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

## మానవత్వం ఎక్కడ అనే సందేశాత్మక షాట్ ఫిలింను ప్రారంభించిన గుంజపడుగు



కరీంనగర్ జూన్ 17 ప్రజాపాలన ప్రతినిధి :పేదరికంతో ఉన్నటువంటి వారు పడుతున్న ఇబ్బందుల మీద వారి ఒక సందేశాత్మక కథతో డైరెక్టర్ సాయి పుసాల రూపొందిస్తున్న షాట్ ఫిలిం కు ఈరోజు టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు గుంజపడుగు హరిప్రసాద్ కొబ్బరికాయ కొట్టి ప్రారంబించాడం జరిగింది ఈ సందర్భంగా గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కళాకారులకు కొదువలేదని కళాకారులకు తెలంగాణ పుట్టినిల్లని మరిముఖ్యంగా చిన్న కళాకారులు ఈ షాట్ ఫిలిం ల ద్వారా వారి ప్రతిభను కనబరుస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని వారు అన్నారు సిని పరిశ్రమలో కూడ తెలంగాణ భాషా, తెలంగాణ సాంస్కృతిక, తెలంగాణ కళాకారులు ఉంటేనే విజయవంతం అవుతున్నాయని వారి అన్నారు ఈ కార్యక్రమం నటీనటులు వాయు కుమార్, శాంతకుమార్, రాణి, స్వప్న, కుంట రాజ్ కుమార్, అజేయ్, వర్ష తదితరులు పాల్గొన్నారు..

## మధిరచిల్డ్రన్ పార్క్‌ను సందర్శించిన జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు



మధిరజూన్ 17 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం నాడు జడ్పీ చైర్మన్ కమల్ రాజు మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న పిల్లల ఆట స్థలం ను పరిశీలించి పిల్లలతో మాట్లాడారు.పిల్లలు చాలా సంతోషంగా చైర్మన్ తో మాట్లాడారు ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ విజయభాస్కర్ రెడ్డి పాల్గొన్నారు

# ఇంటింటికి సురక్షితమైన మిషన్ భగీరథ నీరు అందించాలి

## వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

వికారాబాద్ బ్యూరో జూన్ 17 ప్రజాపాలన : ఇంటింటికి సురక్షితమైన మిషన్ భగీరథ నీరు అందించాలని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. శుక్రవారం వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మీతో నేను కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ మండల పరిధిలోని గొట్టిముక్కల, అనుబంధ గ్రామం ఐనాపూర్ గ్రామాలలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నారెగూడెం కమాల్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ పట్లే వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ మల్లేశం, కార్యదర్శి రామ్ రెడ్డిలతో కలిసి ఉదయం 6:30 గంటల నుండి 11గంటల వరకు పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐనాపూర్ గ్రామంలో సీసీ రోడ్లు మరియు మురుగు కాలువల నిర్మాణానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఐనాపూర్ గ్రామంలో పశు వైద్య అధికారి వారానికి ఒక రోజు రైతులకు అందుబాటులో ఉండాలని పశువైద్య శాఖ వారిని ఆదేశించారు. గొట్టిముక్కల వెళ్లే దారిలో రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటడానికి గుంతలు తీస్తున్న ఉపాధిహామీ కూలీల దగ్గరికి వెళ్లి రోడ్డుకు కొంచెం దూరంలో గుంతలు తీయాలని సూచిస్తూ పని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పశువైద్య కాంపౌండర్ గొట్టిముక్కల గ్రామంలో రైతులకు అందుబాటులో ఉంటూ మంచి సేవలు అందిస్తున్నారని ప్రజలు తెలుపగా ఎమ్మెల్యే అభినందించారు. గొట్టిముక్కల గ్రామంలో నీటి సమస్య ఎక్కువగా ఉందని గ్రామ ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే మిషన్ భగీరథ అధికారులతో మాట్లాడి మంచినీటి నల్లా కనెక్షన్ ఇవ్వాలని సూచించారు. చెర్రలు బిగించి, గేట్ వాల్వ్ ఏర్పాటు చేసి, ప్రతీ ఇంటికి కచ్చితంగా మిషన్ భగీరథ నీటి సరఫరా చేయాలని స్పష్టం చేశారు. లీకేజీలు లేకుండా నీటి సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు సురక్షితమైన మిషన్ భగీరథ మంచి నీటినే త్రాగాలని హితవు పలికారు. గ్రామంలోని బావులపై పైకప్పులు ఏర్పాటుచేసి, 5వ విడత పల్లె ప్రగతి పనులను నిర్లక్ష్యం చేయకుండా పాడుబడ్డ ఇండ్లు, పెంట కుప్పలు, పిచ్చి మొక్కలు మొదలైన వాటిని శుభ్రం చేసి, గ్రామంలో పరిసర ప్రాంతాలన్ని పరిశుభ్రంగా ఉంచాలన్నారు. గ్రామంలో మరియు పంట పొలాల్లో వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేసి మంజూరైన ట్రాన్స్ఫార్మర్ ను బిగించి, ప్రజలకు ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సేవలు అందించాలని విద్యుత్ శాఖ వారిని ఆదేశించారు. అనంతరం గ్రామంలోని రైతులకు కంది విత్తనాల మినీ కిట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కామిడీ చంద్రకళ కమాల్ రెడ్డి, ఎంపిడిఓ మల్గ సత్తయ్య, మండల రెవెన్యూ అధికారిణి షర్మిల, ఎంపీఓ నాగరాజు, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మేక చంద్రశేఖర్ రెడ్డి, మండల సర్పంచ్ లు వికారాబాద్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ గయాజ్ మండల టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సత్తయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి పట్లే శ్రీనివాన్, ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు మరియు పాల్గొన్నారు.





## బి ఎస్ పి ఆధ్వర్యంలో కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం



బోనకల్, జూన్ 17 ప్రజా పాలన ప్రతినిధి: మండల కేంద్రం లో శుక్రవారం ప్రభుత్వ పనితీరుపై నిరసన తెలుపుతు పెంచిన ఆర్,టి,సి, ఛార్జీలు , విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని,డీజిల్ పెట్రోల్ నిత్యావసర సరుకులపై పెంచిన రేట్లు తగ్గించాలని, బాసరలో ఐ ఐ ఐ టి విద్యార్థుల సమస్యలు పరిష్కారం చెయ్యాలని, ప్రభుత్వం పట్ల నిరసనగా కే సీ ఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు నాగేశ్వరరావు, మధిర అసెంబ్లీ అధ్యక్షుడు పల్లెపొంగు విజయ్ కుమార్, మధిర అసెంబ్లీ ఇంచార్జ్ మిరియాల నాగరాజు, మధిర అసెంబ్లీ ఉపాధ్యక్షుడు దామెర్ల పృధ్వి వారియర్, బోనకల్ మండల అధ్యక్షుడు గంధం వంశి, చింతకాని మండల అధ్యక్షుడు దారెల్లి రమేష్ ,బోనకల్ మండల ఉపాధ్యక్షుడు అంతోటి శివకృష్ణ, ఖమ్మం జిల్లా ఐ టి సెల్ అధ్యక్షుడు కనక పూడి కళ్యాణ్, ఇరుగు నవీన్ ,కనకపూడి నాగేశ్వరరావు,కనకపూడి వెంకటేశ్వర్లు, బి ఎస్ పి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం మండల టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సమావేశం



ఇబ్రహీంపట్నం జూన్ 16 ప్రజాపాలన ప్రతినిధి :శుక్రవారంరోజున్ ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోనిటిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బుగ్గ రాములు అధ్యక్షతన నిర్వహించిన మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఇబ్రహీంపట్నం ఎంపీపీ పి.కృపేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని మండల టిఆర్ఎస్ అదే విధంగా మండల పరిధిలోని గ్రామాల్లో వెంబడే గ్రామ శాఖ సమావేశాలు నిర్వహించాలని ఎమ్మెల్యే అభివృద్ధి చేసిన పని విధానాన్ని కార్యకర్తలకు తెలియజేయాలని కెసిఆర్ హయాంలో తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా కృషి చేశారని అధ్యక్షులు కోరారు, ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మంచి రెడ్డి ప్రతాప్ రెడ్డి ,మండల ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి,మండల గ్రామ శాఖ అధ్యక్షులు శేఖర్ యాదవ్,ఐల్లేష్, దానయ్య గౌడ్, అంజయ్య,బాలు గౌడ్, హరిప్రసాద్, సురేష్, జలంధర్, జి.రమేష్, గోవర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రగతి కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ హనుమాన్లు



రాయికల్, జూన్ 17 (ప్రజాపాలన ప్రతినిధి): రాయికల్ పట్టణం12వ వార్డు పట్టణప్రగతి కార్యక్రమంలోమున్సిపల్ చైర్మన్ మోరహనుమాన్లు పాల్గొని పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. వార్డులోని ప్రజలకు తడిచెత్త, పొడిచెత్త వేరుచేసి పారిశుధ్యసిబ్బందికి ఇవ్వాలని, ప్లాస్టిక్ కవర్ల వాడకం పై అవగాహన కల్పించారు. మురుగు కాలువల శుభ్రత, రోడ్డుకు ఇరువైపులఉన్న పిచ్చిమొక్కల తొలగింపు, చిన్న చిన్నగుంతలను పూడ్చిన పనులను ఆయన పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జి.సంతోష్ కుమార్, మున్సిపల్ మేనేజర్ వెంకటి,టి.ఆర్.ఎస్ నాయకులు మోరరామ్మూర్తి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కరీంనగర్ నగర అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి: జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్




కరీంనగర్ జూన్ 17ప్రజాపాలన ప్రతినిధి :కరీంనగర్ నగరంలో రోడ్లు, సానిటేషన్, మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్ హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మున్సిపల్ కమిషనర్, హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ నగర అభివృద్ధికి 90 కోట్లు ఆర్థిక సహాయం ఇచ్చిన మాదిరిగా కరీంనగర్ నగరంలో రోడ్లు, సానిటేషన్, మౌలిక సదుపాయాల కల్పన తదితర అభివృద్ధి పనులు చేపట్టుటకు హెచ్డిఎఫ్సి బ్యాంకు ద్వారా ఆర్థిక సహాయంగా నిధులను మంజూరు చేయాలని కలెక్టర్ బ్యాంకర్లను కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ బ్యాంకు అధికారులతో బ్యాంకు ఆర్థిక సహాయం, తిరిగి చెల్లింపులు తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ సేవ ఇస్లావత్ ,హెచ్డిఎఫ్సి బ్యాంక్ స్టేట్ హెడ్ శ్రావణ్ కుమార్, జోనల్ మేనేజర్ విశాల్ భాటీయా, రీజినల్ మేనేజర్ ముకుందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్రెడ్డి



రాయికల్, జూన్ 17 (ప్రజాపాలన ప్రతినిధి): రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో ఐదుచేతులపోచమ్మ తల్లివిగ్రహప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితులు ఆయనకు ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఏలేటి జలంధర్ రెడ్డి, ఉప సర్పంచ్ శేఖర్, కాంగ్రెస్ నాయకులు ఆదిరెడ్డి, గంగారెడ్డి, శ్రీనివాస్ యాదవ్, టీ.నరేష్, ఎ.నరేష్, రాజేందర్రెడ్డి, జలపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్స్



ఇబ్రహీంపట్నం జూన్ 17 ప్రజాపాలన ప్రతినిధి: దండుమైలారం గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రైమరీ స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు కు నోట్ బుక్స్ పిల్లలకు అందజేసే విధంగా ఉండాలని దండు మైలారం ఎంపీటీసీ 2 పిట్టల అనసూయ సీతయ్య ఐదు వేల రూపాయలు సహాయం అందజేశారు విద్యార్థులు విద్యార్థినులు గొప్ప చదువులు చదివి రేపు రాబోయే తరాలకు విద్యను అందించే విధంగా కృషి చేస్తారని ప్రధానోపాధ్యాయులు అరుణ, ఉపాధ్యాయుడు ప్రదీప్ రెడ్డి,కి ఐదు వేల రూపాయలు అందించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ మహేందర్, మహేష్ రావు,

## అంబేద్కర్ విగ్రహాలకు పార్టీల జెండాలు కట్టడం అవమానకరం




ప్రజాపాలన కొడంగల్ ప్రతినిధి జూన్ 17:కొడంగల్ పట్టణంలో గల డా''బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర ఈరోజు ఉదయం అంబేద్కర్ యువజన సంఘం తాలూకా అధ్యక్షులు యు రమేష్ బాబు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ చుట్టూ పార్టీల జెండాలు, బ్యానర్లు మరియు ఫ్లెక్సీలు కడితే అంబేద్కర్ గారిని అవమానపరిచినటు అవుతుందని, ఫ్లెక్సీలు బ్యానర్లు కట్టిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ గారికి మేమోరణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో దళిత కుల సంఘాలు మరియు అంబేద్కర్ సంఘాలు నాయకులు పాల్గొనడం జరిగింది. జి అశోక్, కే దస్తప్ప, ఏం వెంకటేశం, డీ దస్తప్ప, డీ దేవరాజ్, ఏ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా జర్నలిస్ట్ సంఘం నాయకులను సన్మానించిన విశ్వ బ్రాహ్మణ సంఘ సభ్యులు మరియు విశ్వబ్రాహ్మణ జర్నలిస్టులు



మెట్ పల్లి, జూన్ 17 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల జిల్లా జర్నలిస్ట్ సంఘం ఉపాధ్యక్షులుగా కోటగిరి దశరథం మరియు జిల్లా కార్యవర్గ సభ్యులుగా నాంపల్లి నమ్మాద్రి గార్లు గెలుపొందిన సందర్భంగా, మెట్ పల్లి స్వర్ణకార సంఘ భవనం లో విశ్వ బ్రాహ్మణ సంఘ సభ్యులు మరియు విశ్వ బ్రాహ్మణ పాత్రికేయులు వీరిని ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో స్వర్ణకార నాయకులు నాంపెల్లి సింహాద్రి, శ్రీరామోజు ప్రవీణ్, లక్ష్మణ్, మురళి, శ్రీపాద సతీష్, హరీష్, కృష్ణమాచారి పాత్రికేయులు రఘునాథ్, నవీన్, గాలిపెల్లి నాగరాజు, అశోక్, రత్నాకర్, బెజ్జరపు నాగరాజు తదితరులు ఉన్నారు.

## కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే పట్నం నరేందర్రెడ్డి చేసిందేమీ లేదు



ప్రజాపాలన కొడంగల్ ప్రతినిధి జూన్ 17:రేవంత్ రెడ్డి హయాంలో మంజూరైన పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడం శోచనీయం కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధి రేవంత్ రెడ్డి హయాంలోనే జరిగిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు నందారం ప్రశాంత్,నయీమ్,కృష్ణంరాజు, ఎండీయూసుఫ్, ఎస్. సోమశేఖర్, దామూ, ఆనంద్రెడ్డి, సంజీవ్ రెడ్డి, ఆసిఫా?న్, బాల్రాజ్, శంకర్ నాయక్, రమేష్, తార్యానాయక్, శ్రీశైలం తదితరులు అన్నారు. శుక్రవారం వారు కొడంగల్లో విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే పట్నం నరేందర్రెడ్డి నియోజకవర్గ అభివృద్ధిని తానే చేశానని అబద్ధపు మాటలు, ధోకేబాజ్ మాటలతో ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. మంత్రులతో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తున్నా ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. టీఆర్ఎస్ పార్టీని ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని ప్రజలు నమ్మే స్థితిలో లేరని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అధికార పార్టీ ఎన్ని కుట్రలు కుతంత్రాలు పన్నినా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భయపడేది లేదని స్పష్టం చేశారు. టీఆర్ఎస్ ఎనిమిదేళ్ల పాలనలో ప్రజలకు ఒరగబెట్టిందేమీలేదని విమర్శించారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | | | |
|---|---|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| టి.రాంబాబు | - | శేర్లింగంపల్లి | - | 6301925113 |
| సత్య కిషోర్ | - | అమీర్‌పేట | - | 6309723472 |
| బోడ మనోహర్ నంద | - | కరీంనగర్ | - | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | - | ఖమ్మం | - | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | - | మధిర | - | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | - | పాలేరు | - | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | - | మయూర్ సెంటర్ | - | 9160400339 |
| మాలేదు నరేందర్ | - | ఖమ్మం రూరల్ | - | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | - | ఖమ్మం టౌన్ | - | 9948327333 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | - | మధిర రూరల్ | - | 6305269141 |
| ఆర్.శ్రీనివాస్ | - | ఎర్రుపాలెం మండలం | - | 8501020885 |
| బుక్య.శ్రీను | - | బోనకల్ | - | 8688810293 |
| సి.మల్లేష్ | - | ఇబ్రహీపట్నం | - | 9618028334 |
| సాయికృష్ణ | - | వైరా | - | 9951486635 |
| దుంపాల రాజేష్ | - | మేడ్చల్ | - | 9000178307 |
| వై.నర్సింహులు | - | తాండూరు | - | 7207677049 |
| డి.ప్రవీణ్ కుమార్ | - | కొడంగల్ | - | 9866027635 |
| టి.సురేష్ చారీ | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| డి.భాస్కర్ | - | బెల్లంపల్లి | - | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | - | జన్నారం రూరల్ | - | 9493314399 |
| గొట్టె సురేందర్ | - | మంచిర్యాల టౌన్ | - | 9248528680 |
| గొడ్లబాబూరావు | - | తల్లాడ | - | 9848236015 |

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎస్.రాములు

## జై ఆంధ్రా – ముఖ్యమంత్రి పి.వి.

1991 నుండి 1996 దాకా భారతదేశానికి 9వ ప్రధానమంత్రిగా పనిచేసిన పీవి బహు భాషావేత్త. 1971 సెప్టెంబర్ 30 నుండి 10 జనవరి 1973 దాకా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఆయన రాజీనామాతో రాష్ట్రపతి పాలన విధించడం జరిగింది. ఆ మధ్య మాజీ ప్రధానమంత్రి పి.వి. నరసింహారావుగారిని ఒక బృందంగా కలిశాను. పి.వి. నరసింహారావు ముఖ్యమంత్రిగా అనేక సంస్కరణలను ప్రవేశ పెట్టాడు. భూ సంస్కరణలు అందులో ఒకటి. మాజీ ప్రధాని హోదాలో పి.వి. నరసింహారావును ఆంధ్రజ్యోతి ఎడిటర్ కె. శ్రీనివాస్, ముదిగంటి సుజాతారెడ్డి, ముదిగంటి గోపాల్‌రెడ్డి, నేను, ఉప్పర నరసింహం, గూడూరి సీతారామ్ తదితరులం కలిసినప్పుడు అనేక విషయాలు చెప్పుకొచ్చారు. తెలుగు మీడియం డిగ్రీ, పీజీ స్థాయిలో ప్రవేశపెట్టినప్పుడు పాఠ్యపుస్తకాల అభివృద్ధికోసం ఇతర భాషల్లోని గ్రంథాలను తెలుగులోకి తేవడంకోసం తెలుగు అకాడమీని తానే స్థాపించానని చెప్పారు. బీసీలకు రిజర్వేషన్లు రాష్ట్రంలో ప్రవేశపెట్టే అవకాశం తనకే వచ్చిందని చెప్పారు. మండల్ కమిషన్ అమలుకు సంబంధించిన బీసీ రిజర్వేషన్లు తానే ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు అమలులోకి తెచ్చే అవకాశం చరిత్ర తనకే ఇచ్చిందని అన్నారు. ఇవి జీవితంలో తనకు గొప్ప మరపురాని ఘటనలు అని చెప్పారు. కెప్టెన్ లక్ష్మీకాంతరావుగారిని కలిసినప్పుడు కూడా కాంగ్రెసు ప్రభుత్వంలో బీసీ మంత్రిగా ఉన్నప్పుడు చిన్న శాఖ అని అలిగితే అది చాలా పెద్దశాఖ, గొప్ప సేవ చేసే శాఖ అని పి.వి. నరసింహారావుగారు చెప్పారని ఉత్తరాంధ్రలో బీసీ హాస్టళ్ళను బాగా అభివృద్ధి పరిచానని అన్నారు. అలా పీవి చెప్పింది, కెప్టెన్ లక్ష్మీకాంతారావుగారు చెప్పింది ఒక్కటిగా సమన్వయం కుదిరింది.

### ముఖ్యమంత్రిగా పి.వి. ప్రవేశపెట్టిన భూ సంస్కరణలు:

ముఖ్యమంత్రిగా పి.వి. నరసింహారావు ప్రవేశపెట్టిన భూసంస్కరణలకు వ్యతిరేకంగా ఆంధ్రానుండి జై ఆంధ్ర ఉద్యమాన్ని ప్రారంభించారు. దాంతో రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టారు. రాష్ట్రపతి పాలనా కాలంలో తెలంగాణ, ఆంధ్రా ప్రాంతాల్లో నిరుద్యోగ యువకుల కోసం 'హాఫ్ ఎ మిలియన్ జాబ్' పథకంతో ఉద్యోగాలు కల్పించారు. అలా 1973లో 1964 నుండి ఎదురుచూస్తున్న నిరుద్యోగులెందరికో ఉద్యోగాలు లభించాయి.

### జై ఆంధ్రా ఉద్యమం:

పి.వి. నరసింహారావు ముఖ్యమంత్రి అయ్యాక శ్రీకాకుళం నక్సలైట్ ఉద్యమం చూసిన తర్వాత భూసంస్కరణల చట్టం ముందుకు తెచ్చారు. ఇదే అదనుగా తీసుకొని ఆంధ్ర ప్రాంతంలో పి.వి. నరసింహారావుకు వ్యతిరేకంగా జై ఆంధ్రా ఉద్యమాన్ని ముందుకు తెచ్చారు. చంద్రబాబునాయుడు, వెంకయ్య నాయుడు ఆంధ్రా ఉద్యమం నుండి వచ్చినవారే.

భూసంస్కరణల చట్టంతో రెవెన్యూ అధికారుల పంట పండింది. భూస్వాములు, పట్వారీలు, పోలీసు పటేల్లు రికార్డులను భూమి వదులుకోకుండా, రకరకాల పేర్లతో రాయించుకుంటూ రికార్డులను తారుమారుచేస్తూ అహెూరాత్రాలు కష్టపడి పనిచేశారు. అలా ఎవరి వాటా వారు పంచుకున్నారు. ప్రభుత్వానికి దఖలు పరిచే భూములు వీలైనమేరకు లేకుండా చూశారు. ఇలా ఒక కొత్త సంపన్నవర్గం రెవెన్యూ శాఖ నుండి మొలుచుకుని వచ్చింది. వీరు క్రమంగా రాజకీయ రంగంలో కూడా చక్రం తిప్పడం ప్రారంభించారు.

ప్రత్యేక తెలంగాణ ఉద్యమం, జై ఆంధ్రా ఉద్యమంలో పాల్గొన్న విద్యావంతుల నిరుద్యోగం, నిరాశ అలాగే కొనసాగుతూ వచ్చింది.

పి.వి. నరసింహారావు ముఖ్యమంత్రిగా రాజీనామా చేయాల్సి వచ్చింది. కొంతకాలం గవర్నర్ పరిపాలన ప్రవేశపెట్టారు.

### హాఫ్ ఎ మిలియన్ జాబ్ స్కీమ:

హరిశ్చంద్ర శరేన్ అనే గవర్నర్ సలహాదారు నేతృత్వంలో నిరుద్యోగులకు ఉపాధి కల్పించడానికి హాఫ్ ఎ మిలియన్ జాబ్ అనే పథకం ప్రవేశపెట్టబడింది. 1973లో అలా డిగ్రీ చేసినవారికి 150 రూపాయలు, అంతకు తక్కువ చదివిన వారికి 125 రూపాయలు. కాన్సాలిడేట్ పే నిర్ణయించి అనేక డిపార్ట్‌మెంట్లలో నియామకాలు జరిపారు.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

## ప్రభుత్వ పాఠశాలలో అదనపు తరగతి గదులను ప్రారంభించిన మంత్రులు ఎమ్మెల్యే కార్పొరేటర్



మేడిపల్లి, జూన్17 (ప్రజాపాలన ప్రతినిధి) :హబ్సిగూడ డివిజన్లోని జిల్లా పరిషత్ పాఠశాలలో జెమినీ ఎడిబుల్ ఆయిల్ ప్యాట్ ఇండియా లిమిటెడ్ వారి సహకారంతో 85 లక్షల అంచనా వ్యయంతో 6 అదనపు తరగతి గదులు నిర్మాణా కొరకు ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి ప్రత్యేక చొరవతో నిర్మాణమైన అదనపు తరగతి గదులను ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర విద్య శాఖ మంత్రివర్యులు సబితా ఇంద్రారెడ్డి కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్ రెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్, పీర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెమినీ ఎడిబుల్ ఆయిల్ ప్యాట్ ఇండియా లిమిటెడ్ ఎండి ప్రదీప్ చౌదరి ,వైస్ ప్రెసిడెంట్లు చంద్రశేఖర్ రెడ్డి, అక్షయ్ చౌదరి ,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇన్చార్జి కలెక్టర్ హరీష్ , డీఈఓ విజయ కుమారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి ,ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు , కార్పొరేటర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

**ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మస్కు చరణ్**



ఇబ్రహీంపట్నం జూన్ 17 ప్రజాపాలన ప్రతినిధి :భారత విద్యార్థి ఫెడరేషన్ ఇబ్రహీంపట్నం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక జడ్పీహెచ్ బాలికల ఉన్నత పాఠశాలను వారు సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మస్కు చరణ్‌లి మాట్లాడుతూ ... ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు ఐదు వందల మంది విద్యార్థులు ఉన్నత పాఠశాలలో కనీసం మూత్ర శాలలు కూడా సరిపడా లేదని అన్నారు తాగడానికి సీరు లేక బోరు నీళ్లు తాగే పరిస్థితి ప్రభుత్వ పాఠశాలలో నెలకొందని అన్నారు. లివిద్యా శాఖ మంత్రి సొంత జిల్లాలోనే ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి ఈలా ఉందంటే ఇక రాష్ట్రం మొత్తం ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు అని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేకపోతే భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారుఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల అధ్యక్ష కార్యదర్శులు తరాంగ్ , శ్రీకాంత్ ఉపాధ్యక్షుడు వినోద్ సహాయ కార్యదర్శి వంశీ , పవన్ నాయకులు చిరు సిద్దు, వర్షిత్, సాయి, కిట్టు,వంశీ, శ్రవణ్, శివ, మహేందర్ పాల్గొన్నారు .

## మేళ్ల చెర్వు రామతులసమ్మ పేరుతో కడుపేదలకు నిత్య అవసర సరుకులు పంపిణి



మధిర రూరల్ జూన్17 ప్రజా పాలన ప్రతినిధి శుక్రవారం నాడు మధిర పట్టణంలో స్థానిక గర్ల్స్ హైస్కూల్ వెనుక ఉన్న అన్నపూర్ణ రెసిడెన్సీ లో నివాసం ఉంటున్న ప్రముఖ వ్యాపారి శ్రీ మేళ్లచెర్వు వెంకటేశ్వరావు బ్రదర్స్ యొక్క తల్లి ఐన లేటు మేళ్ల చెర్వు రామతులసమ్మ గారి నాల్గవ వర్ధంతి సందర్బంగా ప్రముఖ సామాజిక సేవకులు లంకా సేవా ఫౌండేషన్ లంకా కొండ య్య ఏర్పాటు చేసిన నిరుపేద మహిళలు దీర్ఘ కాలిక అనారోగ్య బాధితులకు ఒక్కో క్కరికి ఒక నెలకు సరిపడా నిత్య అవసర సరుకులు, బియ్యం వారి కూతురు తమ్మన వెంకట రత్న కుమారి అల్లుడు కృష్ణమూర్తి మరియు కొడుకులు కోడళ్ళు మేళ్ల చెర్వు వెంకటేశ్వరావు రాధ, శోభన చల ప్రసాద్ లక్ష్మి జ్యోతి రామ కృష్ణ పద్మావతి చేతుల మీదగా నూతన్ వస్త్రాలు మామిడి పండ్లు స్వీట్లు పంపిణి చేసినారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తల్లి తండ్రులు పేరుతో పేద వారికీ దాన ధర్మంలు చేయటం వారి ఆత్మ సంతోషముగా ఉంటుంది అని ఇలా ప్రతి ఒక్కరు లేని వారికీ సహాయం చేయాలి అని వివరించారు. ఇలా ఈ రోజు 11 మంది పేదలకు మండలం లో వివిధ గ్రామాల్లో ఉన్న వారికీ కొండయ్య ద్వారా పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో రామ తులిసమ్మ మరి మనువళ్లు మనవరాళ్లు బంధువులు మరియు ఆదర్శ ఫౌండేషన్ డైరెక్టర్ పగిడిపల్లి మోషే లంకా సేవ ఫౌండేషన్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఆగ్నిపథ్ దేశద్రోహమే: సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు

**2 కోట్ల ఉద్యోగ సృష్టి ఏమైంది ,పరాయి చేతిలో దేశ రక్షణ**



బోనకల్, జూన్ 17 ప్రజా పాలన ప్రతినిధి: దేశ భద్రత కోసం నాలుగు సంవత్సరాల కాంట్రాక్టు విధానంతో భర్తీ చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆగ్నిపథ్ విధానం ముమ్మాటికీ దేశద్రోహమేనని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు అన్నారు. మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో మండల కార్యదర్శి యంగల ఆనందరావుతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 2014 సంవత్సరంలో ఎన్నికల హామీలలో ప్రతి సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాల నియమాకాలు చేపడతాన్న మోడీ మాటు నీటిమూటలయ్యాయన్నారు. ఇప్పటికే దేశంలోని నవరత్న, మహారత్నలాంటి లాభాలు ఉండే కంపెనీలను కార్పొరేట్ శక్తులకు అతిచౌకగానరేంద్రమోడీ అమ్మేశాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పేద, మధ్య తరగతి ప్రజలుతాము సంపాదించుకున్న సంపదలో కొంతమేర ట్యాక్స్ రూపంలో చెల్లించి ఆదాయాన్ని సమకూర్చి పెడుతుంటే నరేంద్రమోడీ మాత్రం తాను ఎన్నికలలో గెలుపొందడానికి దోహదపడిన తన మిత్రులకు ధారదాత్తం చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికే విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను దేశ రక్షణ రంగంలోకి 100 శాతానికి తీసుకువచ్చిన మోడీ, దేశరక్షణను పరాయి దేశాల చేతిలో పెట్టారన్నారు. దేశ జిడిపి నానాటికి దిగజారిపోతున్న తరుణంలో, దేశంలో నిరుద్యోగం తారాస్థాయికి పెరుగుతున్న సమయంలో దేశప్రజల్లో ఉన్న వ్యతిరేకతను రూపుమాపడం కోసం బిజేపీ మతం పేరుతో కుట్రలు చేస్తుందని ఆయన మండిపడ్డారు. దేశానికి రక్షణ కల్పించే రక్షణ విభాగంలో కాంట్రాక్టు పద్ధతి ఏమిటని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. నాలుగు సంవత్సరాలే ఉద్యోగం ఉండడంతో దేశ రహస్యాలు ఇతర దేశాలకు చేరే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఆగ్నిపరన్ను విరమించుకొని పాత పద్ధతి ద్వారానే సైనిక ఎంపిక జరపాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఉపాధి కూలీలకు నిధులు మంజూరు చేయాలి



ఇబ్రహీంపట్నం జూన్ తేది 17 ప్రజాపాలన ప్రతినిధి :జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా మండలంలోని పోల్కంపల్లి గ్రామంలో పనులు చేసిన కూలీలకు డబ్బులు అందజేయడంలో మండల అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గూడెం శ్రీనివాస్ ఆరోపించారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ... కూలీలు మండుటెండల్లో పనులు చేసి రెండు నెలలు గడుస్తున్నా వారికి ఇంతవరకు డబ్బులు మంజూరు రాలేదన్నారు. అదేవిధంగా టెంటు సౌకర్యం అందించలేదు మంచినీళ్లు సౌకర్యం కల్పించాలి ప్రమాదవశాత్తు అడిగితే మెడికల్ కిట్ లేని పరిస్థితి ఉందని కనీసం సదుపాయం కల్పించాలని కనీసం 5 కిలోమీటర్లు ఉపాధి కూలీలు ప్రయాణించిన ఆటో చార్జీలు ఇవ్వలేదు ఆయన తెలిపారు. కూలీలా పట్ల నిర్లక్ష్యం వహించకుండా ఉపాధి కూలీలకు వారం వారం వేతనాలు చెల్లించాలని పేర్కొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్



మధిరజూన్17 ప్రజాపాలన ప్రతినిధిమున్సిపాలిటీ లో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ గౌతమ్.తొలుత మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ గౌతమ్.మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డులో క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ గౌతమ్.ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో నిర్మాణం చేపడుతున్న వంద పడకల ఆసుపత్రి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ గౌతమ్.మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత ను అభినందించిన జిల్లా కలెక్టర్ గౌతమ్. మధిర మున్సిపాలిటీ లో జరుగుతున్న కార్యక్రమాలు పరిశీలించేందుకు వచ్చిన జిల్లా కలెక్టర్ గౌతం మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న పనులు మరియు ఎంపీడీవో ఆఫీస్ ఎదురుగా చిన్న పిల్లల కోసం ఏర్పాటు చేసిన చిల్డ్రన్ పార్క్ చాలా బాగుందని మెచ్చుకొని మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత కి కరచాలనం చేసి అభినందించిన జిల్లా కలెక్టర్ గౌతం. ఈ విధంగానే ముందుకెళ్లండి అభివృద్ధికి కృషి చేయమని కలెక్టర్ వారి సూచించారు. వారితో పాటు కమిషనర్ రమాదేవిని మరియు %బాజు% నరేష్ రెడ్డి ని మున్సిపల్ అధికారులను కలెక్టర్ అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# పట్టణంలో భారీ వర్షం



తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి :తాండూరు పట్టణంలో శుక్రవారం రోజు భారీ వర్షం పడింది. పాండు నియోజకవర్గంలో భారీ %శీ%. ఉత్సాహం చూపుతున్నారు.వ్యవసాయ అధికారులు రైతులకు సూచనలు చేయడానికి విత్తనాలు ఏవిధంగా వేయాలని సూచనలు చేస్తున్నారు .వ్యవసాయ అధికారులు నకిలీ విత్తనాలు వేయవద్దని ప్రభుత్వం అందించే విత్తనాలు సబ్సిడీపై తీసుకొని విత్తనాలు వేసుకోవాలని వారు తెలిపారు ఈ విత్తనాలు వేసి మోసపోవద్దని వారు రైతులకు తెలిపారు. భారీ వర్షం పడడంతో తాండూరులో వ్యవసాయ పనులు చేయడానికి పల్లె ప్రాంతాలలో రైతులు ఉత్సాహం చూపుతున్నారు. ప్రభుత్వం అందించే రైతు బంధు పథకం నిధులు రాకపోవడంతో ప్రజలు ఎదురు చూస్తున్నారు .రైతు బంధు పథకం ద్వారా ప్రభుత్వ సాయం పెట్టుబడులు పెట్టి క్రిమిసంహారక మందులు తీసుకొని పొలంలో ఎరువులు మరియు విత్తనాలు కొనుగోలు చేసి పనులు చేయాలని రైతులు రైతు బంధు పథకం కోసం ఎదురుచూస్తున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన డా.కోట రాంబాబు



మధిర రూరల్ ప్రజా పాలన ప్రతినిధి జూన్ 17 మండలం పరిధిలో శుక్రవారం నాడు సిరిపురం గ్రామంలో కంటిపూడి రాంబాబు, శైలజ ల వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన టీఆరెఎస్ పార్టీ జిల్లా నాయకులు లిడా.కోట రాంబాబు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వధూవరులను ఆశీర్వదించి ముందు రోజుల్లో వారిని ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారుఈ కార్యక్రమంలో టీఆరెఎస్ పార్టీ నాయకులు నంద్రు విజయరావుఘ, పాస్టర్ రాజారత్నం , సలీం తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ

**రచ్చబండ కార్యక్రమంలో కాంగ్రెస్ నేత జువ్వాడి కృష్ణ రావు**



కోరుట్ల, జూన్ 17 (ప్రజాపాలన ప్రతినిధి): కోరుట్ల మండలం యూసఫ్ నగర్ గ్రామంలో ఏర్పాటు చేసిన రచ్చబండ కార్యక్రమంలో కాంగ్రెస్ నేత జువ్వాడి కృష్ణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణ రావు మాట్లాడుతూ రైతులను రైతు కూలీలను కౌలు రైతులను ఆదుకునే బాధ్యత తీసుకుంటుంది అని వరంగల్ లో డిక్లరేషన్ లో తెలుపగా, అదే విధంగా రైతు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర కలిపిస్తూ ఇక్కడి ప్రాంత రైతులు పండించే చెరుకు కర్మగారని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన వెంటనే తిరిగి ప్రారంభిస్తామని అని అదే విధంగా ఇక్కడ పండించే పసుపు పంటకు గిట్టుబాటు ధర కలిపిస్తూ పసుపు బోర్డ్ ని కూడా తీసుకువస్తామని రైతులతో .రైతు కూలీలతో కౌలు రైతులతో గ్రామీణ ఉపాధి హామీ కూలితో కూడా రచ్చబండ కార్యక్రమంలో మాట్లాడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ముక్కెర లి%శీ%బాద్రి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొంతం రాజాం, పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ గౌడ్, బ్లాక్ ప్రెసిడెంట్ పెరుమాండ్ల సత్యనారాయణ, కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు శశిధర్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పన్నల అంజి రెడ్డి, కనకట్టు రమేష్, మోగిలి కార్తిక్, బొనడ్ల పెద్దన్న, గంగరాజం, మారుపాక సుమన్ తదితరులు పాల్గొన్నారు.



## సుకుమార్ కు థ్యాంక్స్ చెప్పిన దిల్ రాజు వారసుడు



ప్రముఖ నిర్మాత దిల్ రాజు ఫ్యామిలీ నుండి హీరోగా రౌడీ బాయ్స్ తో ఎంట్రీ ఇచ్చిన అశ్విన్ రెడ్డి మొదటి ప్రయత్నంలోనే నటుడిగా పాస్ అయ్యాడు. కమర్షియల్ గా కూడా ఆ సినిమా సక్సెస్ గా నిలిచింది అంటూ యూనిట్ సభ్యులు ప్రకటించిన విషయం తెల్సిందే. ఇప్పుడు ఈ రౌడీ బాయ్ అశ్విన్ రెడ్డి రెండవ సినిమా 'సెల్ఫిష్' ప్రయత్నాల్లో ఉన్న విషయం తెల్సిందే.రెండవ సినిమా బాధ్యతలను ప్రముఖ దర్శకుడు సుకుమార్ భుజాన వేసుకున్నట్లుగా తెలుస్తోంది. విశాల్ ఖాసి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాకు స్క్రీన్ ప్లే మరియు డైలాగ్స్ ను సుకుమార్ అందిస్తున్నాడు. అంతే కాకుండా దర్శకత్వ పర్యవేక్షణ తో పాటు అన్ని విషయాలను కూడా సుకుమార్ ఆధ్వర్యంలోనే నిర్వహిస్తున్నారట. సెల్ఫిష్ కు సంబంధించిన చిత్రీకరణ ఇప్పటికే జరుగుతోంది. షూటింగ్ కు సంబంధించిన విషయాలను.. ఇప్పటి వరకు పూర్తి అయిన రషెష్ ను సుకుమార్ కు చూపించి వివరించారని తెలుస్తోంది. ఈ సందర్భంగా అశ్విన్ రెడ్డి సోషల్ మీడియాలో ఈ ఫోటోలను షేర్ చేసి దర్శకుడు సుకుమార్ కు కృతజ్ఞతలు తెలియజేస్తూ తమ సినిమా బాధ్యతలు ఆయన చూసుకుంటున్నట్లుగా చెప్పకనే చెప్పాడు.సుకుమార్ గతంలో సూపర్వైజ్ చేసిన పలు సినిమాలు మంచి విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. ఉప్పెన సినిమా తో పాటు ఆయన శిష్యులు దర్శకత్వం చేసిన చాలా సినిమాలను ఆయన వెనుక ఉండి నడిపించాడు. వాటిలో ఎక్కువ శాతం సినిమాలు సక్సెస్ అయ్యాయి. కనుక సెల్ఫిష్ సినిమా కూడా తప్పకుండా విజయాన్ని సొంతం చేసుకుంటుందనే నమ్మకం ఇండస్ట్రీ వర్గాల వారిలో మరియు ప్రేక్షకుల్లో ఉంది.ఇండస్ట్రీలో ప్రస్తుతం ఉన్న స్టార్స్ అంతా కూడా స్టార్స్ కిడ్స్ అనే విషయం తెల్సిందే. కనుక దిల్ రాజు ఫ్యామిలీ నుండి వచ్చిన ఈ అశ్విన్ రెడ్డి కూడా వరుస సినిమాలతో కాస్త జాగ్రత్తగా స్క్రిప్ట్ లను ఎంపిక చేసుకుని ప్రేక్షకుల ముందుకు వస్తే తప్పకుండా మంచి స్టార్ గా నిలుస్తాడని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.దిల్ రాజు బ్యానర్ లో ఎంతో మంది నటించి స్టార్స్ అయ్యారు. కనుక అశ్విన్ రెడ్డి ని స్టార్ గా చేయడం కోసం దిల్ రాజు మరియు ఆయన సోదరుడు తీవ్రంగా కృషి చేస్తారు అనడంలో సందేహం లేదు.

### 1 మిలియన్ క్లబ్ కి అతి చేరువలో "అంటే సుందరానికీ".!




నాచురల్ స్టార్ నాని హీరోగా నజ్రియా ఫహద్ హీరోయిన్ గా యంగ్ అండ్ టాలెంటెడ్ దర్శకు వివేక్ ఆత్రేయ తెరకెక్కించిన లేటెస్ట్ చిత్రం "అంటే సుందరానికీ". క్లీన్ కామెడీ అండ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా ఆకట్టుకుంటున్న ఈ చిత్రం డీసెంట్ వసూళ్లను నమోదు చేసింది. అయితే యూఎస్ బాక్సాఫీస్ దగ్గర ఈ చిత్రం మంచి వసూళ్లనే అందుకుంది. అలా వీక్ డేస్ లోకి వచ్చాక అయితే కాస్త స్లో అయ్యింది కానీ 1 మిలియన్ డాలర్స్ మార్క్ ని అయితే ఈ చిత్రం అందుకోవడం గ్యారెంటీ అని ట్రేడ్ వర్గాల వారు చెబుతున్నారు. మరి ఇదిలా ఉండగా ఈ చిత్రం అయితే ఈ రెండు రోజుల్లో 1 మిలియన్ డాలర్ క్లబ్ లోకి చేరనున్నట్టు తెలుస్తుంది. దీనితో మన టాలీవుడ్ నుంచి హీరోస్ నుంచి అయితే అత్యధిక 1 మిలియన్ డాలర్ సినిమాలు ఉన్న హీరోగా నాని కూడా టాప్ 5 లో నిలిచాడు.

## తెరపైకి మరో సంచలన బయోపిక్



ఇటీవల కాలంలో బయోపిక్ సినిమాలకు ఏ రేంజ్ లో ఆదరణ దక్కుతుందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఎక్కువగా స్ఫూర్తిని ఇచ్చే ఎమోషనల్ రియల్ స్టోరీ లపై దర్శక నిర్మాతలు ఫోకస్ చేస్తున్నారు. ఇక ప్రముఖ నిర్మాణ దిగ్గజం -సిరీస్ కూడా అదే తరహాలో వరుస బయోపిక్లను ప్రకటిస్తోంది. ఇక ఇప్పుడు మరో బయోగ్రాఫికల్ డ్రామాపై కూడా క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు.దేశవ్యాప్తంగా అప్పట్లో సంచలనం సృష్టించిన ప్రముఖ కేఫ్ కాఫీ డే వ్యవస్థాపకుడు ఇండియాస్ కాఫీ కింగ్ వీజీ సిద్ధార్థ జీవితంపై త్వరలో సినిమా రూపొందనుందట. సిద్ధార్థ ఆర్థిక నష్టాల కారణంగా ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే.బ్యాంక్ లోన్స్ వేల కోట్లకు భారం కావడంతో ఆయన ఆ తరువాత మళ్ళీ నిలదొక్కుకోలేక బలవన్మరణానికి పాల్పడ్డారు. అతను 29 జూలై 2019న అదృశ్యమయ్యాడు. రెండు రోజుల తర్వాత సిద్దార్థ మృతదేహం మంగళూరు సమీపంలోని నేత్రావతి నదిలో కనుగొనబడింది. మృతికి కారణం ఆత్మహత్యగా పోలీసులు ప్రకటించారు.ఇక ఆయన సతీమణి మాళవిక ఏ మాత్రం వెనక్కి తగ్గకుండా నష్టాల్లో ఉన్న సస్థతోనే మళ్ళీ లాభాలను అందుకొని సగం వరకు అప్పులను తీర్చేశారు. ఇక ప్రముఖ రైటర్స్ రుక్మిణి రావు ప్రొసెన్జిత్ దత్తా రచించిన 'కాఫీ కింగ్ - ది స్విఫ్ట్ రైజ్ అండ్ సడెన్ డెత్ ఆఫ్ కేఫ్ కాఫీ డే ఫౌండర్ విజి సిద్ధార్థ' అనే పుస్తకం ఆధారంగా ఈ సినిమా తెరకెక్కనుందని సమాచారం. ఇక ఈ ప్రాజెక్ట్ను ప్రకటిస్తూ టి-సిరీస్ ట్వీట్ చేసింది. కర్మ మీడియా ఎంటర్టైన్మెంట్ అలాగే టి-సిరీస్ ఫిల్మ్స్ భాగస్వామ్యంలో ఆల్మైటీ మోషన్ పిక్చర్ ఎంటర్ప్రెన్యూర్ పార్ ఎక్సలెన్స్ వారి ఇండియాస్ కాఫీ కింగ్ విజి సిద్ధార్థ జీవిత చరిత్రకు ఏవి హక్కులను పొందినందుకు ఆనందంగా ఉంది.. అని సోషల్ మీడియా ద్వారా వివరణ ఇచ్చారు. ప్రస్తుతం అందుకు ప్రస్తుతం దర్శకుడు నటీనటుల విషయంలో చర్చలు కొనసాగుతున్నాయి. త్వరలోనే మేకర్స్ ఈ విషయంలో ఒక క్లారిటీ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. మొత్తం నటీనటులు మరియు సాంకేతిక నిపుణుల గురించి రాబోయే రోజుల్లో అధికారిక ప్రకటన వెలువడనుంది. ఇక ఎవరికి తెలియని సిద్ధార్థని సినిమాలో చూపించాలని అనుకుంటున్నారు.

## జాన్వీ గుడ్ లక్ జెర్రీ ఓటీటీకే




శ్రీదేవి ముద్దుల కూతురు జాన్వీకపూర్ గత ఏడాది హారర్ కామెడీ నేపథ్యంలో రూపొందిన రూహీ మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. హార్ధిక్ మెహతా డైరెక్ట్ చేసిన ఈ మూవీలో రాజ్ కుమార్ రావు వరుణ్ శర్మ కీలక పాత్రల్లో నటించారు.హారర్ కామెడీ థ్రిల్లర్ గా తెరకెక్కిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఫరవాలేదనిపించింది. ఈ మూవీ తరువాత జాన్వీ నటిస్తున్న క్రైమ్ కామెడీ ఎంటర్ టైనర్ గుడ్ లక్ జెర్రీ. జాన్వీ టైటిల్ పాత్రలో నటించింది.సిద్ధార్ధ్ సేన్ గుప్త దర్శకత్వం వహించారు. 2018 లో విడుదలైన తమిళ చిత్రం కొలమావు కోకిల ఆధారంగా ఈమూవీని రీమేక్ చేశారు. నయనతార ప్రధాన పాత్రలో నటించిన ఈ మూవీని బీస్ట్ ఫేమ్ నెల్సన్ దిలీప్ కుమార్ తెరకెక్కించారు. అయ్యంగరన్ ఇంటర్నేషనల్ బ్యానర్ పై అల్లిరాజా సుభాస్కరన్ నిర్మించారు. తమిళంలో సంచలన విజయాన్ని సాధించింది. ఇప్పుడు ఇదే మూవీని జాన్వీ కపూర్ హీరోయిన్ గా హిందీలో గుడ్ లక్ చెర్రీ పేరుతో రీమేక్ చేశారు.అయితే ఈ మూవీని థియేటర్లలో రిలీజ్ చేయడం లేదు. ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ డీస్నీ ప్లస్ హాట్ స్టార్ లో జూలై 29 నుంచి స్ట్రీమింగ్ చేయబోతున్నారు. ఈ సందర్భంగా హీరోయిన్ జాన్వీ కపూర్ ఈ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్ ని శుక్రవారం సోషల్ మీడియా ఇన్ స్టాగ్రామ్ ద్వారా అభిమానులతో పంచుకుంది.భయం భయంగా చూస్తూ చేతిలో గన్ పట్టుకుని ఫైరింగ్ కి రెడీగా వున్న యువతిగా జాన్వీ కనిపిస్తున్న తీరు ఇంట్రెస్టింగ్ వుంది. మరో పోస్టర్ లో తెరిచిన టిఫిక్ బాక్స్ ల మధ్య హెడ్ మాత్రమే కనిపిస్తూ భయంతో వణికిపోతున్న యువతిగా జాన్వీ కనిపిస్తున్న తీరు కూడా ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటోంది. అంతే కాకుండా ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ లకు ఆసక్తికరమైన క్యాప్షన్ ని జతచేసింది జాన్వీ. కొత్త అడ్వెంచర్ కోసం నేను బయటికి వచ్చాను. నాకు గుడ్ లక్ చెప్పరూ? అంటూ ఆసక్తికరంగా క్యాప్షన్ ఇచ్చింది. క్రైమ్ కామెడీ థ్రిల్లర్ గా తెరకెక్కిన ఈ మూవీని పంజాబ్ చండీఘడ్ లలో చిత్రీకరించారట. ఈ మూవీని లైకా ప్రొడక్షన్స్ సుభాస్కరన్ తో కలిసి ఆనంద్ ఎల్. రాయ్ నిర్మించారు. ఈ మూవీతో అయినా జాన్వీ స్టార్స్ సినిమాల్లో నటించే అవకాశాన్ని సొంతం చేసుకుంటుందో చూడాలి.

## రీల్ విరాటపర్వం వెనకున్న రియల్ స్టోరీ తెలుసా?




శుక్రవారం వచ్చిందంటే కొత్త సినిమాలతో థియేటర్లు కళకళలాడుతుంటాయి. అయితే.. కరోనా తర్వాత పరిస్థితుల్లో మార్పులు వచ్చాయి. మహమ్మారికి ముందు శుక్రవారం నాటి పండుగ వాతావరణం ఇప్పుడు అంతగా లేదనే చెప్పాలి. అయినప్పటికీ కొన్ని సినిమాల విడుదల వేళ.. మాత్రం ఇందుకు భిన్నమైన పరిస్థితులు నెలకొంటాయి. తాజాగా అందరి నోట నానుతున్న మూవీ 'విరాటపర్వం'. వేణు ఊడుగుల దర్శకత్వం వహించిన ఈ సినిమా ఎప్పుడో విడుదల కావాల్సి ఉంది కానీ.. ఎప్పటికిప్పుడు ఏదో ఒక ఇష్యూతో రిలీజ్ పోస్ట్ పోన్ అవుతూ వచ్చింది. ఎట్టకేలకు ఈ రోజు విడుదలైన ఈ మూవీకి సంబంధించిన రియల్ స్టోరీ తెలిస్తే.. ఈ సినిమాను అస్సలు మిస్ కారనే చెప్పాలి.దగ్గుబాటి రాణా.. సాయి పల్లవి నటించిన ఈ మూవీలో రియల్ స్టోరీ. విప్లవ భావాలున్న ఒక మహిళ నక్సలైట్లతో కలిసి పని చేసేందుకు వెళ్లటం.. అయితే ఆమెను నక్సలైట్లు పోలీసు ఇన్ ఫార్మర్ అన్న అనుమానంతో కాల్చి చంపేస్తారు. స్థూలంగా ఉన్న ఈ కథ.. నిజంగా జరిగింది. వరంగల్ జిల్లాకు చెందిన సరళ అనే మహిళకు సంబంధించిన రియల్ స్టోరీ. ఆమె జీవితం ఆధారంగా ఈ సినిమాను రూపొందించారు.రీల్ స్టోరీ ఎలా ఉంటుందన్నది పక్కన పెడితే.. రియల్ స్టోరీకి వెళితే.. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన స్వరాజ్యం.. భిక్షమయ్య గారాలపట్టి సరళ. తండ్రి వామపక్ష భావజాలం కలిగిన వ్యక్తి. సీపీఐ ఆర్గనైజర్ గా పని చేసేవారు. వారి కుటుంబం ఇప్పటి భూపాలపల్లి జిల్లా మోరంచపల్లిలో ఉండేవారు. ఆ ఇంట్లో నాలుగో సంతానంగా పుట్టిన సరళ అంటే ఇంట్లోని వారందరికి గారాబం. అల్లారు ముద్దుగా ఆమెను పెంచారు. అప్పట్లో ఉమ్మడి వరంగల్ జిల్లా మొత్తం వామపక్ష భావజాలంతో ఉండిపోవటంతో.. పిల్లల చదువుల కోసం ఖమ్మంకు వెళ్లిపోయింది సరళ కుటుంబం. పేదరిక నేపథ్యంలో చుట్టూ ఉన్న ప్రజలు పడుతున్న బాధల్ని చూసిన సరళ.. ఎలాగైనా ఉద్యమంలోకి వెళ్లాలని.. నక్సలైట్లతో కలిసి పని చేయాలని భావిస్తుంది. ఇంటర్ పూర్తి కాగానే ఇంట్లో చెబితే వద్దంటారని.. వారికి చెప్పకుండా అడవి బాట పడుతుంది. అప్పటి పీపుల్స్ వార్ లో పని చేస్తున్న శంకరన్నను వెతుక్కుంటూ ఖమ్మం నుంచి నిజామాబాద్ అడవుల్లోకి వెళుతుంది. అయితే.. పీపుల్స్ వార్ నక్సలైట్లు మాత్రం సరళను పోలీస్ ఇన్ ఫార్మర్ అనుకొని చంపేశారు. ఇంట్లో నుంచి వెళ్లిన 35 రోజుల తర్వాత పీపుల్స్ వార్ విడుదల చేసిన లేఖలో సరళ చనిపోయిందన్న విషయాన్ని వారి కుటుంబ సభ్యులు తెలుసుకుంటారు. దీంతో వారి కుటుంబం మొత్తం విషాదంలో మునిగిపోతుంది.సరళ జీవితం ఆధారంగా చేసుకొని ఈ సినిమాను తీశారు. అయితే.. సరళ కుటుంబ సభ్యులు ఎవరూ కూడా సినిమాను ముందు ఎలాంటి మార్పులు చేర్పులు చెప్పలేదని సరళ సోదరుడు మోహన్ రావు చెప్పారు. సినిమాను తీసే విషయంలో దర్శకుడికి పూర్తి స్వేచ్ఛ ఉండాలనే ఆ నిర్ణయాన్ని తీసుకున్నట్లు చెప్పారు. ఇంతకూ మోహన్ రావు ఎవరంటే.. ప్రస్తుతం వరంగల్ లోని ప్రశాంతి ఆసుపత్రి ఛైర్మన్. అడవికి వెళ్లిన తర్వాత సరళ అనుభవించిన కష్టాల గురించి లోతుగా పరిశీలించి సినిమాను తీసినట్లుగా చెబుతున్నారు. ఈ సినిమాను థియేటర్ లో తమ కుటుంబ సభ్యులు మొత్తం కలిసి చూడాలని నిర్ణయించినట్లు చెబుతున్నారు. తమ చెల్లిని కాల్చి చంపిన వైనంపై క్షమాపణలు చెబుతూ పీపుల్స్ వార్ లేఖ రాసినట్లు పేర్కొన్నారు. తాజాగా రానా.. సాయి పల్లవితో కూడిన సినిమా టీం సభ్యులు సరళ కుటుంబ సభ్యుల్ని కలిశారు. ఈ సందర్భంగా సాయిపల్లవిని చూసినంతనే వారి కుటుంబ సభ్యులు తీవ్ర భావోద్వేగానికి గురై ఏడ్చేయటంతో అక్కడి వాతావరణం గంభీరంగా మారింది.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB — SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :

| | | | |
|---|---|---|---|
| Hyderabad | 76600 27682, 7842106355 | Tirupathi | 94400 77239 |
| Visakhapatnam | 0891-2791205, 9246663046 | Bapatla | 94403 20562 |
| | 7660027696, 7660027664 | Ponnur | 99089 91763 |
| Vijayawada | 76600 27670, 900062111 | Cherukupalli | 79958 56068 |
| | | Karlapalem | 76600 27676 |

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989